వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 12, మే 2024 | 16 పేజీలు



# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

## జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్




8 పేజీలో

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతా వరణంలో నిర్వహించుటకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లా డుతూ మహబూబాబాద్ ఎస్టి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజక వర్గాల్లో 23మంది అభ్య ర్థులు నామినేషన్లు వేసి ఎన్నికల బరిలో ఉన్నారన్నారు. 1809 పోలింగ్ కేంద్రాలకు ప్రతి పోలింగ్ కేంద్రానికి రెండు బ్యాలెట్ యూనిట్ల చొప్పున ఏర్పాటు చేశామన్నారు. 2024ఏప్రిల్ 25 తుది ఓటర్ల జాబితా



# అంతా సైలెన్స్



2 లో..

- మూగబోయిన మైకులు
- మాటలు బంద్.. తెరుచుకుంటున్న మూటలు
- ముగిసిన ప్రచారం
- వరంగల్ లోకసభ పరిధిలో కేంద్రాల ఏర్పాటు
- నేడు మెటీరియల్ పంపిణీ
- భారీ పోలీస్ బందోబస్తు
- పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక 'మెనూ'
- పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసేనా..?

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

వరంగల్ పార్లమెంట్ పరిధిలో శనివారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగిసింది. చివరి నిమిషం వరకు ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు అభ్యర్థులు శతవిధాలా ప్రయత్నించారు. ఇక ఓటు వేయడం మాత్రమే మిగిలింది. ఈనెల 13వ తేదీన పోలింగ్ జరగనుండడంతో శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసింది. పోలింగ్ 48 గంటలకు ముందే మైకులు మూగబోవడంతో ఒక్కసారిగా వాతా వరణం ప్రశాంతంగా మారింది. ప్రచారం ముగి యడంతో మూటలు తెరుచు కుంటున్నాయి. ఓటర్లకు ప్రలోభాలకు గురిచేస్తున్నారు. కాగా, లోకసభ ఎన్ని కలకు అంతా రంగం సిద్ధమైంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రిటర్నింగ్ అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈ నెల 13వ తేదీన జరిగే వరంగల్ లోకసభ ఎస్సీ నియోజకవర్గం నుంచి 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ లోకసభ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నవి. ఈ నియోజక వర్గాల వారిగా పోలింగ్ ప్రక్రి యను ప్రశాం తంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల నిర్వహణకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, పోలింగ్ ఆఫీసర్లకు రెండు సార్లు శిక్షణ ఇచ్చారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణకు సంబంధించి సెక్టోరియల్ అధికారులు కీలకపాత్రను పోషించ నున్నారు. ఈ సెక్టోరియల్ అధికారులకు పోలింగ్ కేంద్రాల వారిగా ఈవీఎంల పంపిణీ పూర్తయింది. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్‌లతో కూడిన ఈవీఎం, ఇతర పోలింగ్ మెటీ రియల్ పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**ఏడు నియోజకవర్గాల్లో పోలింగ్ మెటీరియల్ పంపిణీ..**

వరంగల్ లోకసభ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో పోలింగ్ మెటీరియల్‌ను ఈ నెల 12వ తేదీన పంపిణీ

**పోలింగ్‌కు సర్వం సిద్ధం..!**

**42 మంది అభ్యర్థుల పోటీతో మూడు బ్యాలెట్ యూనిట్లు**





- బలరాం నాయక్ ప్రచారానికి జన నీరాజనం
- మొన్నటి ఎన్నికల తర్వాత కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

# గెలుపు ధీమాలో కాంగ్రెస్ నేతలు

2 లో..

*మహబూబాబాద్, ప్రభాతవార్త:*

మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ నేతల్లో గెలుపు ధీమా కనిపిస్తోంది. బలరాం నాయక్ ప్రచారానికి ప్రజల నుంచి సానుకూల స్పందన కనిపిస్తుండడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బలరాం నాయక్ విజయం కోసం పట్టుదలతో పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది. గతంలో మాదిరిగా పార్టీలో అంతర్గత విభేదాలు వర్గ విభేదాలు మరిచి అంతా కలిసికట్టుగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడానికి ఆ పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో పాటు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలు ఇప్పటికే అమలు జరుగుతుండడం అదే విధంగా ఆగస్టు 15 నాటికి 2లక్షల రైతు రుణమాఫీ కూడా చేసి తీరుతామని ముఖ్యమంత్రి ప్రకటించడంతో రైతుల్లో కూడా కాంగ్రెస్ పట్ల సానుకూల వాతావరణం కనిపిస్తున్నట్లు పరిశీలకులు

# ఓడిపోతానని ముందే తెలుసు



2 పేజీలో

**మాజీ మంత్రి దయాకర్‌రావు హాట్ కామెంట్**

- శ్రీహరికి నేను పెట్టిన భిక్షే..!
- అరూరి అవినీతి పరుడు

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

పాలకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓడిపోతానని ముందే తెలుసునని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. శనివారం ఆయన పాలకుర్తిలో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు. ఎన్నికలకు మూడు నెలల ముందే సీటు మార్చాలని పార్టీ అధినేత కేసీఆర్‌కు కోరారని హాట్ కామెంట్ చేశారు. కడియం శ్రీహరికి రాజకీయ భిక్ష పెట్టింది నేనని దయాకర్ తెలిపారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అవినీతి పరుడు, భూకబ్జాదారుడని ఆరోపించారు. ఇక్కడి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఏడ్చి ప్రజల సానుభూతితో పాలకుర్తిలో గెలిచిందన్నారు. పాలకుర్తి ప్రజలను చూస్తే దు:ఖం వస్తుందని, ఎంతో అభివృద్ధి చేస్తే నన్ను ఓడించారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీ పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేస్తే మురికి కాలువలో వేసినట్లేనని స్పష్టం చేశారు. వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి ప్రశ్నించే గొంతును పార్లమెంట్‌కు పంపిద్దామని పిలుపునిచ్చారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు

# గెలుపు ధీమాలో కాంగ్రెస్ నేతలు

మొదటి పేజీ తరువాయి :

పరిశీలకులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కూడా గతంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు ఆయనకు ప్రజలతో మంచి సంబంధాలు ఉండటం కూడా ఈ ఎన్నికల్లో ఆయనకు కలిసి వచ్చే అంశంగా కొందరు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎవరి నోట విన్నా కాంగ్రెస్ మాటే వినబడుతుంది. రాష్ట్రంలో ఉన్న వివిధ పార్టీలతో పోల్చుకుంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీదే రాష్ట్రంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పై చెయ్యిగా నిలుస్తుంది. ఆ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడంతో రాష్ట్రంలో అధికారంలోకి ఉన్న పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు కాంగ్రెస్‌వైపే మొగ్గుచూపుతున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి వందరోజుల్లో ఇచ్చిన హామీలన్ని అమలు చేయడంతో పార్టీపై ప్రజలు సానుకూలంగా ఉన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గతంలో కేంద్రమంత్రిగా చేసిన అనుభవం ఉండడంతో పాటు పార్లమెంట్ పరిధిలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసినందున ప్రజలు బలరాంనాయక్‌కే మా మద్దతు అంటున్నారు. ఇది ఇలా ఉంటే గిరిజనులకు కాంగ్రెస్‌పార్టీ హయాంలో పోడుభూముల పట్టాలు ఇవ్వగా వాటిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కొని తిరిగి తాము ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకున్నారని అవి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినవేనని ప్రజలు అంటున్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వస్తుందని తద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని వారి ప్రగాఢ నమ్మకం. దీంతో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఏ నియోజకవర్గం, మండలం, గ్రామానికి వెళ్లినా ప్రజలు జననీరాజనం పడుతున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో నాయకులు చేసిన అవినీతే కాంగ్రెస్‌పార్టీకి కలిసొచ్చే అవకాశం ఉందని సీనియర్ నాయకులు చెబుతున్నారు. గత పది సంవత్సరాలు పార్లమెంట్ పరిధిలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో చేయలేదని, యువతకు ఉపాధి కల్పించడంతో పూర్తిగా విఫలమయ్యారని జిల్లాలో గత పదేండ్లలో నిరుద్యోగ యువత విపరీతంగా పెరిగిపోయింది. పార్లమెంట్ పరిధిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధి దొరుకుతుందని అలాంటి ఆలోచన కూడా బీఆర్ఎస్ ఏమాత్రం చేయలేదు. దీంతో యువతలోను బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర అసహనం వ్యక్తమవుతుంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశంలో నిరుద్యోగ యువత ఉండదని అందరికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని నిరుద్యోగులు విశ్వసిస్తున్నారు. రాష్ట్రంలోని ఖాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కుకర్మాగారాలను ఏర్పాటు చేస్తే ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిరుద్యోగులు ఉండేవారు కాదని ఆ రెండింటిపై ఇటు బీఆర్ఎస్, అటు బీజేపి పార్టీలో పార్లమెంట్‌లో లేవనెత్తకుండా కాలయాపన చేసి నిరుద్యోగులకు తీవ్ర ద్రోహం చేశారని నిరుద్యోగులు మండిపడుతున్నారు. దీంతో పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు నల్లేరుమీద నడక లాంటిదేనని రాజకీయ నిపుణులు చర్చించుకుంటున్నారు.

# అంతా సైలెన్స్

మొదటి పేజీ తరువాయి :

పంపిణీ చేయనున్నారు. పోలింగ్ నిర్వహణకు నియమితులైన ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లతో పాటు పోలింగ్ ఆఫీసర్లు కూడా ఈ నెల 12వ తేదీన తమకు కేటాయించబడిన నియోజకవర్గంలోని పోలింగ్ పంపిణీ కేంద్రంలో హాజరైన వారికి పోలింగ్ మెటీరియల్‌ను అందిస్తారు. ఈ పోలింగ్ మెటీరియల్‌ను పరిశీలించుకున్న అనంతరం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు చేరుకుని పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను చేసుకుంటారు.

**పోలింగ్ సిబ్బందికి..ప్రత్యేక 'మెనూ'..**

పోలింగ్ సిబ్బందికి రెండు రోజుల పాటు భోజన వసతి సౌకర్యాలను కల్పించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ మేరకు జారీ చేసిన ప్రత్యేక మెనూను పాటించాలని రిటర్నింగ్ అధికారి సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆదేశాలను జారీ చేశారు. వేసవి కాలం కావడం..వడగాల్పులు వీస్తుండడంతో పోలింగ్ సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేకంగా నిమ్మ రసాన్ని, మజ్జిగను అందించాలని ఆ మెనూలో పేర్కొన్నారు. మంచి నీటి సౌకర్య కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తారా..?**

పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను నిర్వహించే పోలింగ్ సిబ్బంది టెన్షన్‌కు గురవుతున్నారు. ప్రతీ సారి ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో నెలకొన్న అసౌకర్యాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొంటూ పూర్తి స్థాయిలో సౌకర్యాలను కల్పించాలని శిక్షణ కేంద్రాల్లో అధికారులకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు విజ్ఞప్తులు చేశారు. ఎండలు మండు తుండడం వడగాల్పుల నేపథ్యంలో..పోలింగ్ కేంద్రాల్లో వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. ప్రధానంగా పోలింగ్ పూర్తయిన తరువాత పోలింగ్ మెటీరియల్‌ను రిసీవ్ చేసుకునే కేంద్రాల్లో అరకొర కౌంటర్లు ఏర్పాటు చేయడంతో గంటల కొద్ది బారులు తీరాల్సి వస్తున్నందున అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయాలనే విన్నపాలను అధికారులు అమలు చేస్తారో..? లేదో..? వేచిచూడాల్సిందే.

**మూడు బ్యాలెట్ యూనిట్లు..**

వరంగల్ లోకసభ నుంచి 42 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. దీంతో మూడు బ్యాలెట్ యూనిట్లను వాడాల్సిన పరిస్థితి నెలకొంది. పోలింగ్ కంపార్ట్‌మెంట్‌లో ఈ మూడు బ్యాలెట్ యూనిట్లు, వీవీప్యాట్‌లను ఏర్పాటు చేసే విధంగా సౌకర్యాలను కల్పించాల్సి ఉంది. రెండు బ్యాలెట్ యూనిట్లు, ఒక వీవీ ప్యాట్ ఉన్నప్పుడే పోలింగ్ కేంద్రాల్లో సమకూర్చిన టేబుల్స్ ఇరుకుగా ఉండేవి. పోలింగ్ కంపార్ట్‌మెంట్ అసౌకర్యంగా, ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు మూడు బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్‌లతో కూడిన కంపార్ట్‌మెంట్‌కు కావాల్సిన పెద్ద టేబుల్ ఉండేలా చూడాలని శిక్షణ కేంద్రంలోనే అధికారులకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు విజ్ఞప్తులు చేశారు. ఈ విజ్ఞప్తులపై అధికారులు ఎలా స్పందిస్తారో..వేచిచూడాల్సిందే.

**గట్టి పోలీస్ బందోబస్తు..**

వరంగల్ లోకసభ పరిధిలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగానే గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రంతో పాటు పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే పోలీసులు బందోబస్తు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాలను స్వాధీనం చేసుకున్న పోలీస్ బలగాలు ఆ పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో రక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

**గెలుపు కోసం..అడ్డదార్లు..**

వరంగల్ లోకసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారు గెలుపు కోసం తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు తీవ్ర స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. ఓటర్లను రకరకాలుగా ఆకట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే మద్యం, డబ్బుల పంపిణీతో ఓట్లు పొందేందుకు రంగం సిద్ధమైంది. పోలింగ్ బూత్‌ల వారిగా ఓట్లను కొనే ప్రక్రియను వేగవంతం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులపై అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ అభ్యర్థులు ప్రత్యేక దృష్టి సారించినట్లు ప్రచారం జరుగుతుంది. కొద్ది నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన పాతనే ఈ లోకసభలో కూడా అనుసరించనున్నట్లు తెలుస్తోంది. తాను ఓడిపోయినా పర్వాలేదు..కానీ ఆ అభ్యర్థి మాత్రం గెలువడానికి వీలులేదు..అన్న సూత్రంతో అభ్యర్థులు ముందుకు సాగుతున్నట్లు సమాచారం. ఈ క్రాస్ ఓటింగ్ ఏ అభ్యర్థి ఫలితాలను ప్రభావితం చేస్తుందో జూన్ 4వ తేదీ వరకు వేచిచూడాల్సిందే.

## ఘనంగా ముగిసిన శ్రీ బీరప్ప, మహంకాళి ఉత్సవ వేడుకలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో కురుమ, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 2 గురువారం రోజున పోచమ్మ బోనాలతో ప్రారంభమైన శ్రీ బీరప్ప, మహంకాళి ఉత్సవ వేడుకలు 9 రోజుల పాటు జరిగిన ఉత్సవ వేడుకలు గొరడీ వేశాలతో శుక్రవారం రోజుతో శ్రీ బీరప్ప, మహంకాళి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవ వేడుకలలో భాగంగా అత్యంత ఘట్టమైన బావ బావ మరుదుల విందును పురస్కరించుకొని " సంబ " వంశస్థులైన 18 మంది బావలు వారి బావ మరుదులకు ఘనంగా విందు ఏర్పాటు చేసి శనివారం సాయంత్రం తమ తమ ఇళ్ళల్లోకి వెళ్ళడంతో శ్రీ బీరప్ప, మహంకాళి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కురుమ, యాదవ సంఘం సభ్యులు మట్లాడుతూ... ఉత్సవ వేడుకలు ప్రశాంతంగా, ఘనంగా జరగడానికి సహకరించిన సమస్త కురుమ, గొల్ల, యాదవ కులస్థులకు, సంఘం కార్యవర్గానికి, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ శనివారం విందు ఏర్పాటు చేసిన " సాంబ " వంశ బావలకు కృతజ్ఞతలు తెలుపుతూ... జై సాంబ... జై కురుమ... జై యాదవ... అని నినాదాలు చేస్తూ సంతోషంగా కురుమ, యాదవులు తమ ఇళ్ళల్లోకి తరలివెళ్ళారు.



## పోస్ట్ కార్డులతో ఓటు ఫర్ సూర్ వినూత్న ప్రచారం

కాటారం, మే 10, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గల స్వయం కృషి స్వచ్ఛంద సేవా సంస్థ వినూత్న రీతిలో ఓటు ఫర్ సూర్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఓటు హక్కు అనేది మనకు భారత రాజ్యాంగం ఇచ్చిన ఒక గొప్ప వరం, పోలింగ్ డే ఒక పవిత్రమైన ప్రజాస్వామ్య పండగ రోజు అని, ఆ పండగ రోజును హాలిడే గా భావించకుండా ఓటు హక్కును కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా మే 13న తమ ఓటును వేయాలని పోస్టు కార్డులతో ప్రజలందరిలో చైతన్యవంతమైన ఆలోచన భావనను ఏర్పరచారు. ఈ కార్యక్రమాన్ని కాటారం సబ్ డివిజన్ డిఎస్పి జి రామ్మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్సై అభినవ్, హరి శంకర్, కొయ్యూర్ ఎస్ఐ నరేష్, అడవి ముత్తారం ఎస్సై పి. మహేందర్, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కొట్టే సతీష్ మరియు ఇతర సభ్యులు కాటారం, గారేపల్లి లో ప్రధాన కూడళ్లలో గల వర్తక వ్యాపారస్తులకు మరియు ప్రజలకు ఓట్ ఫర్ సూర్ పోస్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఇలాంటి వినూత్న ఆలోచన కార్యక్రమాన్ని చేపట్టిన స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులను పలువురు అభినందించారు.

## ఓడిపోతానని ముందే తెలుసు

మొదటి పేజీ తరువాయి :



ఉన్నప్పుడు రైతులకు 24 గంటల కరెంట్ ఇచ్చామని, కాంగ్రెస్ వచ్చాక కరెంట్ కోతలు మొదలయ్యాయని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేశారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నా శిష్యుడే.. అబద్దాల కోరు.. మోసగాడని ఆరో పించారు. గతంలో మంచిగా ఉన్న రాష్ట్రం ఈ నాలుగు నెలల లోనే ఎలా కింది మీద అయ్యిందో వివరించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అవాస్తవ వాగ్దానాలను తిప్పికొట్టి, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. ఈ ఎన్నికలు రాజకీయ ద్రోహులకు ఒక నిఖార్సైన తెలంగాణ ఉద్యమకారుడికి మధ్య జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని దయాకర్‌రావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్, మాజీ శాసనసభ్యుడు మధుసూదనచారి, ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

-- డిఎస్‌పి నాగేంద్ర చారి

బోయినిపల్లి, ప్రభాత వార్త:

ఎన్నికల కోసం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి అఖిల్ మహాజన్ తెలిపారు. మండలంలోని కొదురుపాక, నీలోజిపల్లి, విలాసాగర్, బోయినిపల్లి గ్రామంలో డిఎస్‌పి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగవలసిన అవసరం ఉందని, ప్రతి పౌరుడు తన యొక్క ఓటును స్వేచ్ఛగా వినియోగించేలా చూడాలని, ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడినా, అమాయక ప్రజలను బెదిరించినా చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తన ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలను పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రాత్రివేళల్లో కూడా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి నాగేంద్ర చారి, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీందర్ గౌడ్, బోయి నిపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భూపాలపల్లి జాతీయ ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**ఓటు హక్కు వినియోగించడానికి వెళ్తూ అనంతలోకాలకు**

**-ఇసుక టిప్పర్ లారీ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి**

**-నలుగురికి తీవ్రగాయాలు.. -ఇద్దరి పరిస్థితి విషమం**

**-వరంగల్ ఎంజీఎంకు తరలింపు**

*భూపాలపల్లి రూరల్, మే 10, ప్రభాతవార్త*

భూపాలపల్లి జాతీయ రహదారి 353 (సీ) పై ఇసుక లారీ బీభత్సం సృష్టించింది. ఇసుక లారీ భూపాలపల్లి నుండి వరంగల్ కు వెళుతున్న క్రమంలో మంజూర్ నగర్ ఏరియా ఆసుపత్రి ముందు ఉన్న బస్సు షెల్టర్ లో తమ సొంత ఊర్లకు వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. వారితోపాటు నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతులు 1.గవర్‌పాయి, 2.సత్యనారాయణగా గుర్తించారు వారు ఓసిత్రీలో ఎస్‌విఈఎస్ కంపెనీలో కాంట్రాక్ట్ లేబర్గా పనిచేస్తున్నారు. వారిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విజయనగరం జిల్లా తాలుపేరు ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. వారు ఓటు హక్కు వినియోగించుకోవడానికి వారి స్వస్థలానికి వెళ్లడానికి బయలుదేరారు. ఆ క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో నలుగురికి తీవ్ర గాయాల



పాలై అందులో ఇద్దరు సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. గాయాల పాలైన వారిలో ఒకరు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయ్, మరొకరు ఓసిత్రీలో కాంట్రాక్ట్ లేబర్, బసవరాజుపల్లి గ్రామానికి చెందిన శ్రీలత, చిట్యాల మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య తో పాటు మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి ఈ ఘటనపై సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

# టికాలు వందశాతం పూర్తి చేయాలి

*మహబూబాబాద్,మే11,ప్రభాతవార్త*

అప్పుడే పుట్టిన శిశువు నుండి 5సంవత్సరాల లోపు పిల్లందరికి టికాలు వేయించి జిల్లాలో వందశాతం పూర్తి అయ్యేలా కృషిచేయాలని డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ అంబరీష అన్నారు. శనివారం అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్ పరిధిలోని కృష్ణకాలనీ, ఇందిర నగర్ కాలనీలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి రికార్డులను, రిజిస్టర్లను క్షున్నంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా ఆరోగ్య కేంద్రాల్లో 12వారాల లోపు గర్భిణీ స్త్రీలందరిని నమోదు చేయాలని, ప్రసవాలు గవర్నమెంట్ హాస్పిటల్‌లో అయ్యే విధంగా అవగాహన కల్పించాలని, సాధారణ ప్రసవాలు



జరిగే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నర్మద, సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు అశ్విని, భవిత, లలిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు భరోసా కల్పిస్తూ పోలీస్‌ల ఫ్లాగ్ మార్చ్

**ట్రైనీ ఐపిఎస్ ఫండరి చేతన్**

*బయ్యారం,మే11,ప్రభాతవార్త*

మండలంలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేశామని జిల్లా ట్రైనీ ఐపిఎస్ ఫండరిచేతన్ అన్నారు. శనివారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కేంద్రబలగాలతో కలసి బస్టాండ్ సెంటర్ నుండి గాంధీ సెంటర్ మీదుగా పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 44పోలింగ్‌బూత్‌లు ఏర్పాటు చేశామని ఆయా కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఓటర్లకు అన్నిరకాల రక్షణ



చర్యలు తీసుకున్నామన్నారు. ఎలాంటి అవాంతరాలు ఎదురైనా ఎదుర్కొవడానికి పోలీస్‌శాఖ సిద్దంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రవికుమార్, ఎస్సైలు మౌలానా, జీనత్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ పాపారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

**ములుగు జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం**

**ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలిఉదయం 7**

**గంటల నుండి 7 వరకు పోలింగ్ఓటు వినియోగించుకోనున్న**

**2,33,191 ఓటర్లు11 వ తేదీ నుండి 14 వరకు 144 సెక్షన్ అమలు**

**ములుగు జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి**

*ములుగు, మే 11, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా లో మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం అయినట్లు ములుగు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. మే 13న ములుగు అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 33 వేల 191 మంది ఓటర్లు, 226 మంది సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని పేర్కొన్నారు. జిల్లాలో అత్యవసర సర్వీసుల కింద ఒక ఓటర్ మాత్రం పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. జిల్లాలో ఓటర్ల అందరికీ ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, ములుగు అసెంబ్లీ పరిధిలో 62 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇక్కడ ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని



తెలిపారు. జిల్లాలో ఎలాంటి వల్నరబుల్ పోలింగ్ కేంద్రంలో లేదని, జిల్లాలో మొత్తం 87 లొకేషన్స్ లో 258 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఆమె పేర్కొన్నారు. మే 13 న జరుగనున్న పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. అలాగే ఈ నెల 11 సాయంత్రం 5 గంటల నుండి 14 వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## టీకాల ప్రోగ్రాంను తనిఖీ చేసిన డా. అప్పయ్య

*వెంకటాపూర్, మే 11, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సిలోని 6 మంచాలలో ఉన్న నలుగురు రోగులను వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఫార్మసీ గదిలో మందుల వివరాలను ఫార్మసిస్టుని అడుగుగా ముఖ్యంగా పాము కాటు, కుక్క కాటుకు మందు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు అందుబాటులో ఉన్నట్లు ఫార్మసిస్టు రాజమణి డిఎంఅండ్‌హెచ్ఓకు తెలిపారు. అలాగే రక్త పరీక్షల గురించి ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నల్లగుంట, లక్ష్మీదేవిపేట ఉపకేంద్రాలను తనిఖీ చేసి ఎంత మందికి వ్యాక్సిన్ ఇచ్చారో అడిగి తెలుసుకున్నారు.

# నేరాలు-దారుణాలు

## భారత్ వికాసిత్ పరిషత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే11,ప్రభాతవార్త*



జిల్లాలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలనే నినాదంతో ఓటర్లను చైతన్య పరుస్తూ భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక వివేకానంద సెంటర్లో సుమారు 500మంది ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగరాజ్, కార్యదర్శి రామకృష్ణ, బండి నరేందర్‌రెడ్డి, వివి నాగేందర్, ప్రభాకర్‌రెడ్డి, విశ్వనాథం, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్‌లకు కౌన్సిలింగ్

**టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్**

*మహబూబాబాద్,మే11,ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో రౌడీషీటర్‌లను శనివారం టౌన్ స్టేషన్‌కు పిలిపించి సిఐ పెండ్యాల దేవేందర్ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటలు చేయరాదని ఎవరైనా అలా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి

**కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా**

*వరంగల్ కలెక్టరేట్, మే 11, ప్రభాతవార్త :*



ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా అన్నారు. శనివారం ఆయన వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖమ్మం ప్రధాన రహదారి నాయుడు పెట్రోల్ పంప్ వద్ద గల చెక్‌పోస్ట్‌ను, ఎంజిఎం ఆసుపత్రి ఆన్ లిమిటెడ్ వద్ద గల చెక్ పోస్టులను అకస్మికంగా సందర్శించి బృందాలు ఫ్లైయింగ్ స్క్వాడ్ నిర్వర్తిస్తున్న విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులుల మాట్లాడుతూ... మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. వచ్చే 48 గంటలు మరింత అప్రమత్తంగా ఉంటూ ప్రలోభాలకు గురి చేసే చర్యలను నిరోధించుటకు గట్టి నిఘా పెట్టాలని, స్టాటిక్ సర్వలేన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిబద్ధతతో ఎన్నికల విధులను నిర్వహించాలని, ఎన్నికల సంఘం నిబంధనలను పక్కగా పాటించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మధ్యం ఇతర వస్తువుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం వర్ధన్నపేట నియోజక వర్గంలోని చింత నెక్కొండ చెక్ పోస్టును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి అజిత్ రెడ్డి, లైజన్ ఆఫీసర్ నయిమ్ పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు ములుగు పోలీస్ సర్వం సిద్ధం

### మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల పోలింగ్ కేంద్రాలలో పటిష్ట భద్రత

### ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్

*ములుగు, మే 11, (ప్రభాతవార్త) :*

పార్లమెంట్ ఎన్నికలకు ములుగు జిల్లా పోలీసులు సర్వం సిద్ధంగా ఉన్నారని ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ అన్నారు. ఎన్నికల దృష్ట్యా జిల్లాకు హైదరాబాద్, ఖమ్మం, హనుమకొండ, నల్గొండ జిల్లాల నుండి అటవీశాఖ, టిఎస్ఎస్పి బలగాలను జిల్లా ఎస్పీ రప్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఎన్నికల నియమావళి పట్ల ఖచ్చితమైన సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలలో అవలంబించాల్సిన తీరు, ఓటరు క్యూ లైన్ నిర్వహణ పోలింగ్ కేంద్రాలలో 100 మీటర్లు, 200 మీటర్ల పరిధిలో పాటించవలసిన మార్గదర్శకాలను ఎస్పీ వివరించారు. అలాగే పోలింగ్ కేంద్రంలోనికి మొబైల్ ఫోన్ లను అనుమతించరాదని, ఈవీఎంల ను ధ్వంసం చేయడానికి ఉపయోగించు కత్తులు, రాడ్లు వంటి ఆయుధాలు మంటలు, కలిగించు అగ్గిపెట్టె, పెట్రోల్ వంటి వస్తువులను అను




మతించరాదని సూచించారు. ఆయుధాలు కలిగిన ప్రభుత్వ అధికా రులను సైతం అనుమతించరాదని ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలని, వృద్ధులకు, గుడ్డివారికి సహకారంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ లొకేషన్ లోకి వాహనాలను అనుమతించవద్దని, పార్టీ జెండాలు కానీ గుర్తులు కానీ కేంద్రంలోని అనుమతించరాదని, పోలింగ్ కేంద్రంలో ప్రచారానికి అనుమతి లేదని, చట్టు ప్రక్కల లౌడ్ స్పీకర్ లతో రాజకీయ పాటలు నిషేధమని, పోలీసులు ఎట్టి పరిస్థితిలో డ్యూటీ పాయింట్లను వదిలి వెళ్లవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, డిఎస్పి రవీందర్, సిఐ రంజిత్ కుమార్, ఎస్.ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రచార హోరు ముగిసింది

### -పోలింగ్ పోరు మిగిలింది

### -ఎండలో ఓటింగ్

*పరకాల-(ప్రభాతవార్త):*

ఇన్నాళ్లు హోరుతో కొనసాగిన ప్రచారానికి శనివారం సాయంత్రం తెరపడింది. ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ప్రచార హోరు రోధతో రోత పుట్టించిన మైకులు మోతకు ఎన్నికల సంఘం అడ్డుకట్ట వేసింది. ఇదంతా ఒక ఎత్తుగా కొనసాగిన తంతు అయితే ఇక మిగిలింది సంపులు తెరవడం మాత్రమే. తదనంతరం పోలింగ్ పోరుకు సన్నద్ధం కావడానికి పార్టీ స్థానిక నేతలు పరకాల సెగ్మెంట్లో గత రెండు రోజులుగా తల మొనకలవుతున్నారు. ప్రధానంగా మూడు పార్టీల వర్గీయులు మరో పార్టీ చర్యలను గమనిస్తూ ముందుకు సాగాలని నిశ్చయించుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఒక పార్టీ ముందడుగు వేసి తమ తహతు ఇదని నజరాన అందించడం మొదలుపెట్టింది. అందుకు గాను మరో పార్టీ ఆ నజరానా కంటే తమ బహుమతి ఎక్కువగా ఉండాలని యోచిస్తున్నట్లు సమాచారం. మరో పార్టీ కొంచెం ముందడుగు వేసి, తమ పార్టీకి వ్యతిరేకులను వదిలిపెట్టి, అనుయాయులకు, అభిమానులకు ఆ రెండు పార్టీల కంటే ఎక్కువ నజరానా అందించేందుకు సిద్ధమవుతుందని సమాచారం. ఏది ఏమైనప్పటికీ నజ రానాలు ముట్ట చెప్పడానికి ఆదివారం (12వ తేదీ) ఒకరోజే అవకాశం ఉండడంతో ఏరియాల వారీగా ఇన్చార్జీలను ముందస్తుగా నియమించు కున్నట్లు సమాచారం. వీరు కేవలం ఓటర్లను పరిచయం చేయడం వరకే పరిమితం. నజరానా అందించేది మాత్రం అభ్యర్థులు నియమించిన వారే అందించాల్సి ఉంటుంది. ఈ తంతు ఇలా కొనసాగుతోంది సరే!

**ఉష్ణోగ్రతతో ఓటింగ్ ఎట్లా ?**

ఆయా ప్రధాన పార్టీలు అందించే నజరానాలు చిన్న మొత్తమే అయినా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. అయితే ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయిలో ఉండడం అనారోగ్యంతో ఉన్నవారు, వయో పరిమితి దృష్ట్యా నడవలేని వారి పరిస్థితి మరోలా ఉంది. హాయ్ ఎండ వేడి దాటిని తట్టుకొని పోలింగ్ కేంద్రం వరకు వెళ్లగలరా అనే సంశయ పరిస్థితి నెలకొంది.

# వైన్ షాపులకు సీల్, బెల్ట్ షాపుల్లో సేల్

**-అందరికీ తెలిసిందే !**

**-ఎవరికి తెలియనిదీ కాదు !**

*పరకాల-(ప్రభాతవార్త):*

లోక్ సభ ఎన్నికల దృష్ట్యా మద్యం షాపులకు శనివారం సాయంత్రం 6 గంటలకు ఎక్సైజ్ శాఖ అధికారులు, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సీల్ వేసింది. దీంతో ఈనెల 13న జరిగే లోక్‌సభ పోలింగ్ అనంతరం వైన్ షాపులు తెరిచే వెసులుబాటు కల్పించింది. కాగా శనివారం సాయంత్రం 6గంటలకు వైన్ షాపులకు సీల్ వేయబడుతుందని తెలిసి మద్యపాన ప్రియులు కొందరు ముందు జాగ్రత్త పడ్డారు. 48గంటలు ఎన్నికల బంద్ సందర్భంగా బెల్ట్ దందా కొనగించేవారు రూ. 50వేల నుంచి రూ. లక్ష విలువచేసే మద్యాన్ని కొనుగోలు చేసి గ్రామాలకు తరలించుకోవడం కనిపించింది. స్వతహాగా సరుకును ఖరీదు చేసుకోవడం కనిపించింది. ఈ క్రమంలో 48 గంటల కాలంలో గ్రామాలలో, పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో బెల్ట్ దందా యదేచ్ఛగా నిర్వహించబడుతుంది. ఎలాగంటే కులానికి ఎంత అంటే తలపిడికెడు అన్న చందంగా బెల్ట్ దందా కొన సాగుతోంది. ఎందుకంటే తాగినోడే కట్టేరా తాటి పన్ను నాకు సంబంధం లేదు అన్న చందంగా అధిక ధరకు అమ్మే బెల్ట్ దందాలో వచ్చే ఆదాయంలో ఎవరికీ ఎంత వాటా ఇవ్వాలో ముందే తీర్మానం అయిపోతుంది. దీంతో ఇన్నాళ్లుగా బెల్ట్ దందా ఎలాంటి అడ్డుకట్ట లేకుండా ఏరులై పారు తోంది. బందేల పేరుతో బెల్ట్ దందాతో మద్యం వ్యాపారం విపరీతంగా పెరిగి పోవడం గమనార్హం. దాంతో మద్యం విక్రయాలు ప్రభుత్వానికి ఆదాయాన్ని ఇచ్చే వనరుల్లో ఒకటిగా మారిపోయింది. అందిన కాడికి దండుకోండి.. ఇష్టం వచ్చినంత తాగండి. ఈ విషయంలో ఎలాంటి నియమ నిబంధనలు మద్యపాన ప్రియులకు ఉండవు.

# శాంతభద్రతల పరిరక్షణకై ఫ్లాగ్ మార్చ్

### -ప్రజలు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

### -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

*మహబూబాబాద్, మే11, (ప్రభాతవార్త*

శాంతిభద్రతల పరిరక్షణకై ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకునేలా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకేంద్రంలో శనివారం పారామిలటరి బలగాలతో కలసి టౌన్ పోలీస్ స్టేషన్ నుండి అండర్ బ్రిడ్జి మీదగా మధర్‌థెరిస్సా విగ్రహం నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా విఆర్ఎన్ గార్డెన్ వరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును నిర్భయంగా ప్రశాంతమైన వాతావరణంలో వినియోగించు కోవాలన్నారు. ఎన్నికల్లో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడవద్దని




సూచించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ ఓటుహక్కును నిర్భయంగా మీకు నచ్చిన నాయకునికి వేసుకోవాలని సూచించారు. ఓటర్లు డబ్బు, మద్యానికి లొంగకుండా స్వచ్ఛందంగా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఫ్లాగ్‌మార్చ్ జిల్లాలోని అన్ని మండలకేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విఆర్ఎన్ గార్డెన్‌లో పోలీస్ సిబ్బందికి బ్రీఫింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జోగుల చెన్నయ్య, ట్రైనీ ఐపిఎస్ పండరి చేతన్, డిఎస్పి తిరుపతిరావు, సిసిఎస్ డిఎస్పి మోహన్, టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, రూరల్ సిఐ సర్వయ్య, ఎస్.బి సిఐ బాలాజీ వరప్రసాద్, టౌన్ ఎస్సై ఉపేందర్, శివ, అరుణ, రూరల్ ఎస్సై దీపిక, ఏఎస్సైలు, ఆయా మండలాల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



రేపటి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్‌ఐసీ హాల్‌లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను శనివారం నిర్వహించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ ప్రవీణ్య ఎన్నికల సిబ్బంది కేటాయింపునకు సంబంధించిన మూడవ ర్యాండ మైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజ కవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే ఎన్నికల సిబ్బంది జాబితాను ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా జిల్లాల కలెక్టర్లు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జయశంకర్ భూపా లపల్లి హనుమకొండ, జనగామ, జిల్లాల కలెక్టర్లు భవేష్ మిశ్రా, సిక్తా పట్నాయక్, రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మోడల్ కళాశాలలో ధరఖాస్తుల ఆహ్వానం

*మరిపెడ, మే11, (ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని మోడల్ కళాశాలలో 2024-25సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరం నందు ప్రవేశాల కొరకు ఈ నెల 31వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మోడల్ కళాశాల ప్రిన్సిపల్ ఎలియట్ ప్రేమ్‌కుమార్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆసక్తి, అర్హత గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకో వాలన్నారు. మొదటి సంవత్సరంలో ఎంపిసి, బైపిసి, సిఈసి కోర్సులు అందు బాటులో ఉంటాయన్నారు. ప్రతి గ్రూప్ నందు మెరిట్, రిజర్వే షన్‌లను అనుసరించి సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. ఈ సువర్ణ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

### -జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి

*జనగామ టౌన్, మే 11 (ప్రభాతవార్త) :*

జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి సందర్శించి పరిశీలించారు. రానున్న రోజుల్లో అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఉత్తర్వుల ప్రకారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశాల మేరకు శని వారం జిల్లాకేంద్రంలోని పెద్దపహాడ్, గోపరాజుపల్లి, వడ్లకొండ, చీట కోడూరు, శామీర్‌పేట పీపీసీలు, రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం, లింగాలఘనపురం మండలంలోని నెల్లుట్ల, పటేల్‌గూడెం పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాలు, పాలకుర్తి మండలంలోని విస్నూర్, చెన్నూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి సందర్శించి పరిశీలించారు. ఈసం దర్భంగా ఆమె మాట్లాడుతూ అకాలవర్షాలు పడే సూచనలు ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించినట్లు తెలిపారు. ధాన్యం బస్తాలను తూకం వేసిన వెంటనే నెట్లు వేసుకొన వాటిపై టార్పాలిన్లతో రక్షణ కల్పించాలని, లారీలు వచ్చిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఈ క్రమంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. ఎటువంటి అలసత్వం తగదన్నారు. ఓపీఎంఎస్‌లో కొనుగోళ్ల వివ రాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. కార్య క్రమంలో డీఎం సీఎస్ ప్రసాద్, డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా పాల్గొన్నారు.



# మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**- పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వర్తించే సిబ్బంది బాజితాను అందించిన ఆయా జిల్లాల కలెక్టర్లు**

**- హనుమకొండ, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లతో సమావేశం**

*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

ఈ నెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాల్‌లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు మూడవ, తుది ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఎన్నికల పోలింగ్ సిబ్బంది, మైక్రో



అబ్జర్వర్‌లను కేటాయించినట్లు రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య



తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య ఎన్నికల సిబ్బంది కేటాయింపునకు సంబంధించిన మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వర్తించే ఎన్నికల సిబ్బంది జాబితాను ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా జిల్లాల కలెక్టర్లు, అందజేశారు. ఈ సమావేశంలో హనుమకొండ, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, రిజ్వాన్ భాషా షేక్, భువేష్ మిశ్ర, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, డిఆర్ఓ శ్రీనివాస్, ఇతర అధికారులు సిబ్బంఇ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**- అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఎన్నికల నిర్వహణకు అధికారులందరూ సన్నద్ధమై సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. శనివారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఎన్నికల విధులపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల నిర్వహణకు అన్నివిధాల సర్వసన్నద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ కంట్రోల్‌రూం (ఐసీసీఆర్) ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కంట్రోల్ రూం ద్వారా జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్లను నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. జనగామలో 32, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 35, పాలకుర్తిలో 36సెక్టార్లు



ఉన్నాయని వివరించారు. ఈ మేరకు ప్రతీ నాలుగు సెక్టార్లకు కలిపి ఒక అధికారిని నియమించినట్లు తెలిపారు. విధుల్లో పాల్గొనే అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. అలాగే ప్రతీ రెండు గంటలకోసారి ఓటరు ట్రాకింగ్ రిపోర్టును ఇవ్వాలని ఆదేశించారు. పోలింగ్ రోజు మాక్‌పోల్‌ను పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలను సరిచూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,మే11,ప్రభాతవార్త*

త్వరలో జిల్లాలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. శనివారం ఎస్పి మాట్లాడుతూ ఓటర్లు నిర్భయంగా తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాపరిధిలో 3వేల మందితో పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటు చేస్తున్నామని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సాయుధ బలగాలను మోహరిస్తున్నామన్నారు. జిల్లా నుండి 750మంది పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్తులో పాల్గొంటారని విమర్శించారు. ఎన్నికల నియమావళి అమలును పక్కాగా పరిశీలించేందుకు 18క్యూఆర్‌టి, 95మోబైల్ పార్టీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటి వరకు రూ.8,709,840నగదు, రూ.9,11,8107 విలువ చేసే మద్యం, రూ.11,04,150విలువ చేసే గంజాయి స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. 18తుపాకులను డిపాజిట్ చేశారని మిగిలినవి బ్యాంకుల భద్రతా సిబ్బందికి మినహాహింపు ఇవ్వడం జరిగిందన్నారు. కాగా పోలింగ్‌ను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు



నిబందనలు పాటించాలని, శనివారం సాయంత్రం 6గంటల అనంతరం బహిరంగ ప్రచారం నిషేదమని స్పష్టం చేశారు. బల్క్ ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లు, రికార్డెడ్ వాయిస్‌లు పంపడం, భాణాసంచా కాల్చడం నిషేదమని స్పష్టం చేశారు. స్థానికేతరులు తమతమ ప్రాంతా లకు వెళ్లిపోవాలని సూచి ంచారు. పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది, ఓటర్లు మినహా ఇతరు లెవరూ లోనికి వెళ్లకూడదని, అభ్యర్థులు, ఏజెంట్లు కూడా నిబందనలు పాటించా లన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 11వ తేది సాయంత్రం 6గంటల నుండి 14వ తేదీ సాయంత్రం 6గంటల వరకు 144సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పోలింగ్ స్టేషన్ దగ్గర్లో 100మీటర్ల లైన్ దాటి ఎవరు కూడా లోనికి రాకూడదని ప్రజలు ఇట్టి విషయంపై దృష్టి సారించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన వారి సమాచారాన్ని సీవిజిల్ యాప్ ద్వారా డయల్ 100కు గాని సమాచారం ఇవ్వాలన్నారు.

## ప్రచారానికి పిలిచి పరిహాసమా?

**-పారితోషకం ఇవ్వకపోవడం శాపనార్థాలు**

*పరకాల-ప్రభాతవార్త:*

ఈనెల 9న జరిగిన బిజెపి కార్నర్ సమావేశానికి పార్టీ శ్రేణులు జనాలను తరలించారు.మధ్యాహ్నం నుంచి వారిని పరకాలలోని పోచమ్మ దేవాలయం నుంచి బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ వరకు రోడ్డు షో నిర్వహించారు.ఈ కార్నర్ మీటింగ్‌లో పార్టీ శ్రేణులతో పాటు కూలికి పిలిచిన ప్రజానీకమే అత్యధికం.మధ్యాహ్నం నుంచి సన్నద్ధమైన మహిళా జనం ఒక్కొక్కరుగా గ్రూపుల వారిగా కార్యక్రమ స్థలానికి చేరుకున్నారు.వారిని సమీకరించి పోచమ్మ దేవాయలం వరకు తీసుకువెళ్లారు.తీరా తమ అభ్యర్థి వస్తున్న క్రమంలో వారిని కోలాటాల నృత్యాల నడుమ ర్యాలీగా బస్‌స్టేషన్ సెంటర్ వరకు తీసుకువచ్చారు.రాత్రి 9.13 నిమిషాలకు ప్రారంభమైన ఉపన్యాసం రాత్రి 9.53 నిమిషాలకు ముగిసింది.అప్పటికే రాత్రి కావడంతో తమను ప్రచారానికి పిలిచిన లీడర్‌ను డబ్బుల కోసం నీలదీశారు. కాగా ప్రచారానికి పలిచి పరిహాసమాడుతున్నారని ఆ పార్టీ వర్గీల పట్ల ఆ కూలి జనం దూషిస్తూ,శాపనార్థాలు పెట్టడం పరకాలలో చర్చనీయాంశంగా మారింది.

వరంగల్ వార్త

## సంతోష్ కుమార్ సేవలు యువతకు స్ఫూర్తిదాయకం

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



సంతోష్ కుమార్ అకాల మరణం పార్టీకి తీరని నష్టమని హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దోమకుంట్ల సంతోష్ కుమార్ సంతాప సభను 30వ డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా సంతోష్ కుమార్ చిత్రపటానికి పూలమావేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ గొప్ప మానవతావాది,సమాజ సేవకుడు కాలం చేయడం బాధాకరమైన టువంటి విషయమని అన్నారు.దోమలకుంట్ల సంతోష్ కుమార్ పార్టీకి మరియు సమాజానికి చేసినటువంటి సేవలు చిరస్మరణీయమని,ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.పార్టీ కూడా అండగా ఉంటుందని భరోసానిచ్చారు.వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలిపారు.కరోనా సమయంలో ఆయన చేసిన సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, 37 డివిజన్ ప్రధాన కార్యదర్శి సౌరం రఘు, నాయకులు రాజశేఖర్, కారు ఉపేందర్, వారి సోదరుడు రాజ్ కుమార్, పిల్లలతో పాటు పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీలో అలసత్వం వహించకూడదు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఎన్నికల సామాగ్రి పంపిణీలో అధికారులు అలసత్వం వహించకూడదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శనివారం ఈవీఎం, వీవీప్యాట్‌ల పంపిణీ ప్రాంగణాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 869పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియపై ఎక్కడా కూడా ఎటువంటి నిర్లక్ష్యం అలసత్వం తగదన్నారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్‌లపై స్టిక్కర్లను జాగ్రత్తగా అతికించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఆయా సెక్టార్‌కు చెందిన పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ అధికారులకు సామాగ్రి పంపిణీ, బందోబస్తుతో ఈవీఎంలు, వీవీప్యాట్‌లను కేటాయించిన వాహనాల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా సకాలంలో చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏఆర్వో, ఆర్డీవో డి.కొమురయ్య, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మద్యం దుకాణాలు నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**-ఎస్సై మహేందర్**

*నెక్కొండ, మే 11, (ప్రభాతవార్త)*



గౌరవ వరంగల్ పోలీస్ కమిషనర్, డిసిపి ఈస్ట్ జోన్ సార్, నర్సంపేట ఏసిపి ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం 6గంటల నుండి 13వ తారీకు సాయంత్రం 6గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాల్సిందిగా ఉత్తర్వులు తెలిపారు. ఎవరైనా ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. ఓటు వేయడానికి వచ్చిన వ్యక్తి మొబైల్ ఫోన్స్ గాని, టూవీలర్, ఫోర్ వీలర్, వెహికల్స్ గాని 200మీటర్లు దాటి లోపలికి రావడానికి వీలులేదు. ఎన్నికలకు 48గంటల ముందు నుండి అనగా శనివారం సాయంత్రం 6గంటల నుంచి ఎటువంటి ప్రచారాలు చేయకూడదు. మద్యం సేవించి పోలింగ్ స్టేషన్ దగ్గరికి వచ్చి న్యూసెన్స్ చేస్తే వారిపైన కేసులు నమోదు చేయబడునని అన్నారు. పోలింగ్ స్టేషన్ 200మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్లలో ఇంటి వాళ్లు తప్ప మిగతా ఎవరున్నా వారిపైన కేసులు నమోదు చేయబడును. అదేవిధంగా శనివారం సాయంత్రం నుండి 144సెక్షన్ అమలులో ఉంటుంది. 48గంటల ముందు అనగా శనివారం సాయంత్రం 6గంటల నుండి మైకులు గాని ప్రచార రథాలు గాని ప్రచారం చేయడం గాని చేయకూడదని అన్నారు. అలా చేసిన యెడల వారిపైన కేసులు నమోదు చేయబడును. పైన చెప్పిన వాటిని ఎవరు అతిక్రమించిన వారిపైన కేసులు నమోదు చేయబడునని ఎస్సై తెలిపారు.

## వేసవి కబడ్డీ క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

*నర్సంపేట, మే 11, (ప్రభాతవార్త)*



జిల్లా యువజన, క్రీడల అధికారిని సత్యవాణి అనుమతితో మిని స్టేడియం నర్సంపేటలో వేసవి కబడ్డీ క్రీడ శిక్షణ శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రూల్స్ అండ్ రెగ్యూలేషన్స్ కమిటీ కన్వీనర్, ఎస్ఆర్ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్, వరంగల్ జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ చైరమన్, వాకర్స్ ఇంటర్నేషనల్ 303 క్యాబినెట్ సెక్రటరీ డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, వ్యాపారవేత్తలు, క్రీడా పోషకులు శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ స్టేడియం నర్సంపేటలో ఉంటున్న కబడ్డీ క్రీడాకారుల భోజన సదుపాయం కొరకు అడిగిన వెంటనే బియనయం అందించిన వ్యాపారవేత్త చకిలం కృష్ణమూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## మోడల్‌స్కూల్‌లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

*రఘునాథపల్లి, మే 11 (ప్రభాతవార్త) :*



రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామంలోగల మోడల్‌స్కూల్-జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకోసం పదవ తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులు ఈనెల 25వరకు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ వాసం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో 40, బైపీసీలో 40, సీఈసీలో 40, ఎంఈసీలో 40 మొత్తం 160సీట్లు ఉన్నాయని వివరించారు. ఏమైనా సందేహాలు ఉంటే పూర్తి వివరాలకోసం 9247992045 / 9908438726 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఓటింగ్ నమోదులో తెలంగాణ ముందుండాలి

*నెక్కొండ, మే 11, (ప్రభాతవార్త)*



పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకుని తెలంగాణ ఓటర్లు దేశంలోనే ముందుండాలని వరంగల్ డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, తెలంగాణ స్టేట్ కన్స్యూమర్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రావణ్ కుమార్ కోరారు. నెక్కొండ రైల్వే స్టేషన్, బస్టాండ్ కూడలి, అంబేద్కర్ సెంటర్లలో శనివారం వినియోగదారుల సంఘాల స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో 100శాతం ఓటింగ్ నమోదు లక్ష్యంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రయాణికులు చిరు వ్యాపారులు, వివిధ వర్గాల ప్రతినిధులను కలిసి ఓటు వినియోగంతో ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఎన్నికల వేళ తమ పార్టీకే ఓటు వేయాలని తమ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీలు ప్రచారం చేసుకోవడం సహజమని, తాము మాత్రం మాకు ఓటేయమంటూ రాలేదని, నచ్చిన ఎవరికైనా ఓటు వేయాలని కోరుతున్నామన్నారు. అభ్యర్థులు ఎవరు నచ్చకుంటే నోటా కైనా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి కార్యదర్శి ఈగ సత్యనారాయణ, వినియోగదారుల ఉపాధ్యక్షులు నాగెల్లి సారంగం, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ బాధ్యులు బెజ్జంకి ప్రభాకర్, స్వచ్ఛంద సంస్థల ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రాజశేఖర్, నెక్కొండ రైల్వే టికెట్స్ ఈవేర్నేస్ ఫోరం కన్వీనర్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదులతో చేతులు కలిపిన మంద కృష్ణను నిలదీయండి

**-దళిత బహుజన పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ సాంబయ్య**

*నర్సంపేట, మే 5, (ప్రభాతవార్త)*



ఎస్సీల ఎబిసిడి వర్గీకరణ సాగుతో ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ మతోన్మాదుల చేతులు కలుపడం సరికాదని ఆయన విధానాన్ని మాదిగలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందని దళిత బహుజన పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ దూడల సాంబయ్య అన్నారు. శనివారం నర్సంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మనువాద, మతోన్మాద ఫాసిజాన్ని రెచ్చగొడుతూ దానికి సారథ్యం వహిస్తున్న ఆర్ఎస్ఎస్ అనుబంధ బిజెపిని సమర్థించడం మంద కృష్ణమాదిగకు తగదన్నారు. ప్రమాదంలో ఉన్న భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని సెక్యులరిజాన్ని నయాహిట్లర్ నరేందర్‌మోడినుంచి రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎస్సీల వర్గీకరణ కోసం 30 ఏళ్ల క్రితం ఎంఆర్పిఎస్ ఆవిర్భవించిందని దానికి ముందు ఉప కులాల న్యాయమైన వాటాకై ఆదిజాంబవ అరుంధతి సంఘం ఏర్పడిందన్నారు. దాని కొనసాగింపుగానే ఎంఆర్పిఎస్ దండోర ఉద్యమం ఆవిర్భవించిందన్నారు. ఉద్యమ ప్రారంభంలో మాదిగ విద్యావంతులు ఉద్యోగులు, మేధావులు, ముందు భాగాన నిలిచి ఉద్యమాన్ని నడిపించారన్నారు. ఎంతో మంది జైల్ల పాలు అయ్యారని అన్నారు. గొప్ప త్యాగాలతో నిర్మాణం అయిన ఉద్యమాన్ని మంద కృష్ణమాదిగ తన ఒక్కడి సొత్తుగా భావించి ఏక పక్ష నియంతృత్వ పోకడలతో రాజకీయ పార్టీల పల్లకి మోసే బోయలుగా ఉద్యమాన్ని బలహీన పరిచారన్నారు. ఎస్సీల ఎ,బి,సి,డి సమస్య న్యాయమైనదే అయినప్పటికీ సమస్య పరిష్కారానికి పోరాటం చేయాలే తప్పా మనువాద మతోన్మాద బిజెపి పార్టీని ఆశ్రయించడం సరికాదన్నారు. ఇప్పటికైనా మాదిగలంతా ఏకమై పోరాడాలే తప్పా మంద కృష్ణమాదిగ ఏకపక్ష పోకడలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

*దుగ్గొండి, మే 5, (ప్రభాతవార్త)*

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఓటు చేతన్య వినియోగదారుల సంఘాల స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వంద శాతం ఓటింగ్ నమోదు కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద శాతం ఓటు నమోదు అయ్యేలా చూడాలన్నారు. ఓటు వినియోగంతో ఒనగూరే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండల కార్యదర్శి ఈగ సత్యనారాయణ, వినియోగదారుల ఉపాధ్యక్షులు నాగెల్లి సారంగం, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ బాధ్యులు బెజ్జంకి ప్రభాకర్, ఎర్రబోయిన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

*నర్సంపేట, మే 11, (ప్రభాతవార్త)*




13వ తేదిన ఓటింగ్‌లో ప్రతి ఒక్కరు పాల్గొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పేర్కొన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లలో నీటి సదుపాయం, ఎండ భారీ నుండి రక్షణ కొరకు నీడనిచ్చే టెంట్లు వైద్య సదుపాయం కల్పించి, వడదెబ్బ తగలకుండా తగు రక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌కి, డివిజన్ స్వచ్ఛంద సంస్థల తరుపున విననవించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రాజశేఖర్, కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, ఈగ సత్యనారాయణ, ఫోరమ్ ప్రతినిధి నాగెల్లి సారంగం, సభ్యుడు ఎలికట్టె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థి పోరికబలరాంనాయక్‌ని గెలిపించాలి

*నర్సంపేట, మే 11, (ప్రభాతవార్త)*

ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ని గెలిపించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోరిక బలరాంనాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఈ రోజు సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ పది సంవత్సరాల కాలంలో ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందని అన్నారు. నిరుద్యోగం దేశంలో విపరీతంగా పెరిగిందన్నారు. విద్యావైద్యం, సామాన్య ప్రజలకు అందుబాటులో లేదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచిందన్నారు. పెట్రోల్ డిజిల్ రేట్లు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యం బద్దంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కుట్రలతో కుయుక్తులతో బిజెపి పార్టీ కూల్చివేస్తుందని తెలిపారు. కార్మికులను హక్కులను కాలరాసి నాలుగు లేబర్ కోడ్లుగా కుదిరించి యాజమాన్యాలను మేలు చేసే విధంగా చేసిందన్నారు. ప్రశ్నించిన వారికి కేసుల్లో ఇరికించి జైల్లలో కుక్కుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాయకులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమరస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభునయలు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, మండల అశోక్, హన్మకొండ సంజీవ, నాయకులు, బుర్రి అంజనేయులు, ఇప్ప సతీష్ తదితరులు పాలొనగన్నారు.



# ఎడ్లపల్లి మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం

**-దరఖాస్తు చివరి తేది**

**ఈ నెల 31 వరకు**

**-మోడల్ కళాశాల**

**ప్రిన్సిపల్ దూడ వెంకటేష్**

*మల్హర్‌రావు, మే 10, ప్రభాతవార్త*

మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయితీ పరిధిలో గల తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ దూడ వెంకటేష్ విద్యార్థులను కోరారు. తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆంగ్ల మధ్యమంలో విద్యాబోధన ఉంటుందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించడం జరుగుతుందని అదేవిధంగా అడ్మిషన్ పొందిన 100 మంది ఇంటర్ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు.



ప్రాంగణంతో కూడిన సొంత భవనాలు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాభోదన ఉంటుందని, కంప్యూటర్ ల్యాబ్ మరియు ఇతర ల్యాబ్ లతో అధునాతనమైన విద్యా భోదన చేయడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వి సువిశాల నియోగపరుచుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## కాంగ్రెస్ పార్టీకే బీసీల మద్దతు

**-బిసి సంక్షేమ సంఘం**

**జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్**

*కాళేశ్వరం (మహాదేవపూర్), మే 10, ప్రభాతవార్త*



బీసీ సంక్షేమ జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకానీ శ్రీనివాస్. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకానీ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారు కాంగ్రెస్ పార్టీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పాంచ్ న్యాయు పచ్చాస్ గ్యారంటీ నివాదంతో ముందు వెళ్తుందని అంతే కాకుండా జాతీయ స్థాయిలో కుల గణన చేపట్టడంతో పాటు బీసి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారని అలాగే తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కేవలం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేసి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని నిరూపించు కుందని పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన గడ్డం వంశీకృష్ణ విశాఖ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాడు రాబోయే రోజుల్లో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వీరి తాతగారైన గడ్డం వెంకటస్వామి(కాకా) గారు హైదరాబాదులో పేదల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి పేదలు గుడిసెల వెంకటస్వామిగా పేరు పొందారు. అలాగే భారతదేశంలోని అనేక కార్మిక సంఘాలకు నాయకత్వం వహించి సింగరేణి కార్మికులకు పింఛన్, నివాస గృహాలను ఇప్పించడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి వెంకటస్వామి ప్రధాన కారణమని జగమెరిగిన సత్యం ఇలాంటి త్యాగాల కుటుంబాల నుంచి ప్రజాసేవ చేయడానికి పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వచ్చిన గడ్డం వంశీకృష్ణ గారిని పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## ఏక్ భారత్..శ్రేష్ట భారత్ శిబిరానికి ఎంపిక

*మొగుళ్ళపల్లి,మే11,ప్రభాతవార్త :*

ఈ నెల 14 నుండి 25 వరకు హైదరాబాద్ లోని మేడ్చెల్ లో జరిగే జాతీయ సమైక్యత (ఏక్ భారత్..శ్రేష్ట భారత్ ) శిక్షణా శిబిరానికి మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులు 6గురు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.కుమారస్వామి,ఎన్‌సిసి అదికారి గుండెల్లి రాజయ్య తెలిపారు.ఈ సందర్బంగా విద్యార్దులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాధవశాత్తు విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి : ఎస్సై

*నెల్లికుదురు,మే 11, ప్రభాతవార్త*



మండలంలోని కాచికల్ శివారు ఇటుకబట్టిలో ప్రమాధవశాత్తు విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిపట్లు స్థానిక ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని కాచికల్ శివారు ఇటుక బట్టిలో భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా, నారావారిగూడెం మండలం,అచ్చుతాపురం గ్రామానికి చెందిన గాజింగి కాంతారావు (52) గత రెండు సంవత్సరాలుగా చల్లా ముత్యాలుకు చెందిన ఇటున బట్టిలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు,ఈ క్రమమంలో శనివారం ఇటుకబట్టిలో విద్యుత్ సరఫరా కాకపోవడంతో పీజు పోయిందని చెక్ చేస్తున్న క్రమంలో, విద్యుత్ ప్రమాధం సంభవించి వెంటనే కిందపడిపోవడాన్ని గమనించిన ఇటుకబట్టి యజమాని ముత్యాలుతోపాటు మరో ఇద్దరు కలిసి హుటాహుటిగా వాహనంలో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం అస్పత్రికి తరలించిగా డాక్టర్ మార్గమద్యలో మృతిచెందినట్లు తెలిపారని మృతుడు కాంతారావు బార్య పోలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

*టేకుమట్ల, మే 11 ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన మాదారపు భాస్కరరావు (44) అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. శనివారం గ్రామస్తులు చోటు చేసుకుంది. శనివారం గ్రామాస్తులు స్థానిక ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం భాస్కర్‌రావు గత కొన్ని సంవత్సరాలుగా తనకున్న మూడెకరాల వ్యవసాయ భూములు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడని, వ్యవసాయంలో సరియైన పంట దిగుబడి రాక పెట్టుబడి కోసం 15 లక్షల అప్పుల పాలు అయ్యాడని, తనకున్న వ్యవసాయ భూములలో ఒక ఎకరం నాలుగు లక్షల రూపాయలకు అమ్ముకున్నాడని, మిగతా అప్పులు ఎలా తీర్చాలో అనే బెంగతో హైదరాబాద్ కెళ్ళి ప్రైవేటు కంపెనీలో పని చేస్తూ ఉండేవాడని, ఇటీవల తన స్వగ్రామమైన సుబ్బక్కపల్లికి వచ్చి తిరుగు ప్రయాణం 10 మే 2024 (శుక్రవారం) రోజు హైదరాబాదుకు వెళుతున్నాను అని చెప్పి ఇంటి వద్ద నుంచి వెళ్ళిపోయాడని, మరసటి రోజు 11 మే 2024 (శనివారం) తన వ్యవసాయ భూమి వద్ద మద్యం సేవించి తర్వాత పురుగుల మందు తాగి చనిపోయాడని, అటుగా వెళుతున్న గొర్రెల కాపరులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మాదారపు భాస్కరరావు చేను వద్దకు వెళ్లి చూడగా చనిపోయి ఉన్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తల్లి మాదారపు వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టేకుమట్ల ఎస్సై గొగికారి ప్రసాద్ తెలిపారు. కాగా మృతుడికి భార్య రమాదేవి, కుమారుడు వాసు దేవరావు ఉన్నారు. మాదారపు భాస్కరరావు మృతితో సుబ్బక్కపల్లి గ్రామంలో బంధువులు స్నేహితుల రోదనలతో విషాద ఛాయలు అలుముకున్నాయి.




కాటారం,కాళేశ్వరం, మల్హార్‌రావు, మహాముత్తారం

## పెండెం రామానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*నర్సంపేట, మే 5, ప్రభాతవార్త*



టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ ఆధ్వర్యంలో 19వ వార్డుకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పోలబోయిన కట్టయ్య, మండల కొమ్మాలు, బోయిని లక్ష్మినారాయణ, కొడిజుట్టు లింగమూర్తి, కావటి సదానందం, సముద్రాల రాంబాబు, మండల సారంగం, పులికొండల్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ బీరం సంజీవరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రయాకుబ్‌రెడ్డి, కీసరి వెంకటేశ్వర్లు, కీసరి నరేందర్, చింతల క్రాంతిరెడ్డి, మహదేవుని రాజువీర్, కొండి రాజేష్, కొలువుల గోపి తదితరులు పాల్గొన్నారు.

## గురిజాలలో రేషన్ బియ్యం పట్టివేత

*చెన్నారావుపేట, మే 5, ప్రభాతవార్త*



మండలంలోని గిరిజాల గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ గూడ మహేందర్ తెలిపారు. అందిన సమాచారం మేరకు గ్రామంలోని గోలి రవీందర్ ఇంటి వద్ద తనిఖీలు చేయడం జరిగిందన్నారు. అమ్మేందుకు నిల్వ చేసిన సుమారు 6 క్వింటాళ్ల బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీటి విలువ రూపాయలు 15వేలు ఉంటుందన్నారు. ఇందుకు బాధ్యుడైన రవీందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఓటింగ్ నమోదులో తెలంగాణ ముందుండాలి

*నల్లబెల్లి, మే 5, ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకొని తెలంగాణ ఓటర్లు దేశంలోనే ముందుండాలని వరంగల్ డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్ కోరారు. నల్లబెల్లి దుగ్గొండి బస్టాండ్ కూడలిలలో శనివారం వినియోగదారుల సంఘాలు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో 100 శాతం ఓటింగ్ నమోదు లక్ష్యంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రయాణికులు చిరు వ్యాపారులు, వివిధ వర్గాల ప్రతినిధులను కలిసి ఓటు వినియోగంతో ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఎన్నికల వేళ తమ పార్టీకే ఓటు వేయాలని తమ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీలు ప్రచారం చేసుకోవడం సహజమని తాము మాత్రం మాకు ఓటేయమంటు రాలేదని, నచ్చిన ఎవరికైనా ఓటు వేయాలని కోరుతున్నామన్నారు. అభ్యర్థులు ఎవరో నచ్చకుంటే నోటా కైనా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి కార్యదర్శి ఈగ సత్యనారాయణ, వినియోగదారుల ఉపాధ్యక్షులు నాగెల్లి సారంగం, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ బాధ్యుదు బెజ్జంకి ప్రభాకర్, స్వచ్ఛంద సంస్థల ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని భూపాలపల్లి నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వర్థించనున్న జిల్లా పోలీసులు, సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్ కేంద్ర బలగాలు, పారెస్ట్, టిఎస్ఎస్‌పి శిక్షణ కానిస్టేబుళ్లకు జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్లో శనివారం ఎస్పి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ల వద్ద నిర్వర్తించాల్సిన విధులు, పోలింగ్ ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పి వివరించారు. పోలీసు అధికారులు సిబ్బందికి ఏదైనా సందేహాలు ఉంటే పై అధికారుల వద్ద తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల సంఘం నిర్ణయించిన సమయం ప్రకారం ఈ నెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుందని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలను 100 మీటర్ల పరిధిలో గుమిగూడకుండ చూడాలని, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఓటర్లు స్లిప్పులు, జిల్లా ఎన్నికల అధికారి అనుమతి పొందిన ఐడి కార్డులు ఉన్నవారిని మాత్రమే అనుమతించాలన్నారు. ఎండ తీవ్రత నేపద్యంలో ఓ.ఆర్.ఎస్ మంచినీటిని ఎక్కువగా తాగుతూ పోలీసు, వివిధ విభాగాల ఎన్నికల సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలు, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని ఎస్పి గారు పేర్కొన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీయంలను స్ట్రాంగ్ రూముల వరకు పోలీసులు తరలించాలని ఎస్పి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సుభాష్ బాబు, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అజయ్, భూపాలపల్లి చిట్యాల సిఐలు నరేష్ కుమార్, మల్లేష్, ఎలక్షన్ సెల్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ నగేష్, కిరణ్, శ్రీకాంత్, రత్నం, సీఆర్పీఫ్, బిఎస్ఎఫ్ ఎస్సై లు భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలి

## -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మరిపెడ,మే11,ప్రభాతవార్త



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరు నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ తెలిపారు. శనివారం మున్సిపాలిటిలో ప్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పారా మిలటరి బలగాలతో కలసి లక్ష్మారెడ్డి ఫంక్షన్‌హాల్ నుండి రాజీవ్‌గాంధీ సెంటర్, పోలీస్‌స్టేషన్ కార్గిల్ మీదుగా లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు ప్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచించిన నిబందనల ప్రకారం అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తించినా గొడవలు సృష్టించినా వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రమ మద్యం, నగదు రవాణా గురించి ఎవరికైనా సమాచారం వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ పండరి చేతన్, అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, తొర్రూరు డిఎస్పి సురేష్, సిసిఎస్ డిఎస్పి మోహన్, ఎస్.బి సిఐ బాలాజి వరప్రసాద్, సిఐ హతిరాంనాయక్, ఎస్సైలు తహెర్‌బాబా, తొర్రూరు సబ్‌డివిజనల్ సిఐలు, ఎస్సైలు, అధికారులు, జిల్లా కేంద్ర బలగాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం 7 లోగా మెటీరియల్ పంపిణి కేంద్రానికి చేరుకోవాలి

## -జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ఎన్నికల్లో విధులు కేటాయించిన సిబ్బంది 12వ తేది ఉదయం 7 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెటీరియల్ పంపిణి కేంద్రానికి చేరుకోవాలి...జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా.పోలింగ్ మెటీరియల్ పంపిణీ పర్యవేక్షణ సెక్టార్ అధికారులు, పోలింగ్ విధులు కేటాయించిన పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు 12వ తేదిన ఉదయం 7 గంటలకు జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెటీరియల్ పంపిణీ కొరకు 30 సెక్టార్లు ఏర్పాటు చేశామని, పర్యవేక్షణకు ప్రతి సెక్టార్ కు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ నెంబర్, బస్సు నెంబర్ తో ట్రాకింగ్ చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వారిగా వచ్చిన సిబ్బంది వివరాలు హాజరు నమోదు పక్కగా చేయాలని ఆయన సూచించారు. వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ఈవిఎం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. మెటీరియల్ పంపిణీ పర్యవేక్షణ నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పర్యవేక్షణ నోడల్ అధికారిగా మత్స్య శాఖ అధికారి అవినాష్ ను నియమించినట్లు తెలిపారు. విధులు కేటాయించిన అధికారులు తప్పనిసరిగా ఐడి కార్డు ధరించాలని ఐడికార్డు లేకపోతే కేంద్రంలోకి అనుమతించరని పటిష్టమైన బందోబస్తు, సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.మెటీరియల్ పరిశీలన తదుపరి ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి మెటీరియల్తో పోలింగ్ కేంద్రాలు చేరుకుని పోలింగ్ కేంద్రం పరిసరాలను పరిశీలన చేసి తదుపరి పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగీలాల్, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోల్లను వేగవంతం చేయాలి

## -వర్ష సూచన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాలు

మల్హార్‌రావు, మే 10, ప్రభాతవార్త




మండల కేంద్రమైన తాడిచెర్ల లోని వెలమల పల్లె మరియు పెద్దతుండ్ల, అద్వాలపల్లి, ఇప్పలపల్లి, కొయ్యూరు గ్రామాలలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న మూడు రోజుల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు పాటించాలని, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కాంటలు నిర్వహించి, ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కేటాయించిన మిల్లులకు రవాణా చేయాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను, అధికారులను ఆదేశించారు. స్థానిక రైస్ మిల్లును సందర్శించి ధాన్యం దిగుమతి కొరకు హమాలీలను అందుబాటులో ఉంచాలని మిల్లర్లను కోరారు. అకాల వర్ష సూచన ఉన్న నేపథ్యంలో కోసిన ధాన్యం తడవకుండా తార్పాలిన్లు కప్పాలని, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సొసైటి సీఈఓ సంతోష్ మరియు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

మొదటి పేజి తరువాయి :



జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతా వరణంలో నిర్వ హించుటకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లా డుతూ మహ బూబాబాద్ ఎస్టి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజక వర్గాల్లో 23మంది అభ్య ర్థులు నామినేషన్లు వేసి ఎన్నికల బరిలో ఉన్నారన్నారు. 1809 పోలింగ్ కేంద్రాలకు ప్రతి పోలింగ్ కేంద్రానికి రెండు బ్యాలెట్ యూనిట్ల చొప్పున ఏర్పాటు చేశామన్నారు. 2024ఏప్రిల్ 25 తుది ఓటర్ల జాబితా ప్రకారం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 15,32,366ఓటర్లు 1492మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారన్నారు. ఏప్రిల్ నెల 25నుండి బిఎల్‌వోల ద్వారా ఇంటింటికి ఓటర్ సమాచార స్లిప్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మే 8వ తేదీ లోగా ఓటరు స్లిప్‌లు పంపిణీ జరిగి ప్రతి ఓటరుకు చేరేలా జిల్లాస్థాయి అధికారులను నియమించి పర్యవేక్షిస్తు న్నామన్నారు. ఓటరు స్లిప్‌లు అందని వారు ఎన్నికల సంఘం ధృవీకరించిన 14ధృవపత్రాల్లో ఏదైనా ఒక గుర్తింపు కార్డు చూపించి ఓటును వినియో గించుకోవాలని సూచించారు. ఓటర్లు ఓటరు ఐడికార్డు, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, యూనిక్ డిసబిలిటి ఐడి కార్డు, సర్వీస్ ఐడెంటిటి కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, హెల్త్ ఇన్సూరెన్స్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్, పెన్షన్ డాక్యుమెంట్, ఎమ్ఎన్ఆర్ఈజిఎ జాబ్‌కార్డులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వీప్ ద్వారా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ పట్టన ముఖ్య కూడళ్లలో కళాకారుల ద్వారా ఓటరు అవేర్‌నెస్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఓటింగ్‌శాతం పెంచడానికి స్వీప్ రన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.

# 3వ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

3వ ర్యాన్డమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శనివారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జనగామ జిల్లాకు సంబంధించి భువనగిరి-14, వరంగల్ -15(ఎస్సీ) పార్లమెంట్ నియోజకవర్గ అసెంబ్లీసెగ్మెంట్లకు 3వ ర్యాన్డమైజేషన్ ప్రక్రియలో భాగంగా ఈనెల 13వ తేదీన జరిగే పోలింగ్ నేపథ్యంలో పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్



అధికారి ప్రావీణ్య జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రన్వీర్‌చంద్ సమక్షంలో చేపట్టగా జనగామ, జయశంకర్ భూపాలపల్లి, హన్మకొండ జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు రిజ్వాన్ భాషా, భవేష్‌మిశ్రా, సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. రెండవ ర్యాన్డమైజేషన్‌లో సిద్ధం చేసిన ఎన్నికల పోలింగ్ అధికారులను జనగామ జిల్లాలోని 869పోలింగ్ కేంద్రాలకు మూడవ ర్యాన్డమైజేషన్ ప్రక్రియ చేపట్ట ప్రొసైడింగ్ అధికారులు, సహాయ ప్రొసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులను పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయింపులు జరిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, నాలుగు జిల్లాల ఎన్ఐసీ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కు సర్వం సిద్ధం..

-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

-జిల్లా వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

-ఫ్రీ అండ్ ఫేర్, ట్రాన్స్పరెంట్ పోలింగ్ లక్ష్యం

-ఓటర్లు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ నెల 13వ తేదిన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 8 మండలాలో 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అందులో 62 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 7 మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు ద్వారా ఓటింగ్ ప్రక్రియను ప్రత్యేకంగా వీక్షించనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 276752 ఓటర్లు ఉన్నారని వారిలో 140238 మంది మహిళా ఓటర్లు, 136507 మంది పురుష ఓటర్లు, థర్డ్ జండర్లు 7 గురు, సర్వీస్ ఓటర్లు 194 మంది ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరుగుతుందని సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ నడవడానికి ఇబ్బంది పడే ఓటర్లు కొరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని అన్నారు. అలాంటి వారికి సహాయతగా అంగన్ వాడి సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలైన మంచినీరు, విద్యుత్, లైట్లు, మరుగుదొడ్లు, వీల్ చైర్స్ ను ఏర్పాటు చేశామన్నారు. ఓటు ఫర్ హోమ్ ద్వారా ఫాం 12డి దరఖాస్తు చేసుకొన్న 85 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులు 78 మందికి అవకాశం కల్పించామని వారిలో 76 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. 99 శాతం ఓటరు సమాచార స్లిప్ లను పంపిణీ చేశామని, అలాగే ఓటర్లు గైడ్ కూడా అందించినట్లు తెలిపారు. ఓటరు గైడ్‌లో పోలింగ్ కేంద్ర వివరాలు సమగ్రంగా తెలియజేయడం జరిగిందని, తద్వారా ఓటరు పోలింగ్ కేంద్రం గుర్తించడానికి సులభం అవుతుందని అన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మన జిల్లాలో 6డబ్లూ శాతం పోలింగ్ నమోదు జరిగిందని,ఈ దపా పోలింగ్ శాతం పెరగాలని, అందుకు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచార పర్వం ముగిసిందని ఏదేని నియమావళి అతిక్రమణ జరిగితే 1950, సి విజిల్ యాప్ కు పిర్యాదు చేయాలన్నారు. 24 గంటలు పని చేయడం జరుగుతుందని తెలిపారు. 130 మంది సిబ్బంది ఈడిసి ద్వారా ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. మూడరు సిఆర్‌పిఎఫ్ కంపెనీ బలగాలు ద్వారా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతనంగా 8002 మంది యువత ఓటు హక్కు పొందారని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ జారీ చేయగా 2013 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. ఈ సారి 42 మంది అభ్యర్థులు పోటిలో ఉన్నందున మూడు బి.యులు ఏర్పాఉట చేశామన్నారు. ఓటర్లు ఓటరు స్లిప్ తో పాటు ఓటరుకార్డు లేదా ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఒకటి వెంట తెచ్చుకోవాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ లోకి సెల్‌ఫోన్ కు అనుమతి లేదన్నారు.ఎస్ఎస్‌టి, విఎస్‌టి టీమ్స్ నిరంతర 24 గంటలు నిరాటంకంగా పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు. పిఓలు, ఏపిఓలు, ఒపిఓలు మొత్తం 1610 మంది సిబ్బంది పోలింగ్ విధుల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు 34 లక్షలు నగదు సీజ్ చేయడం జరిగిందని, అలాగే పోలీస్ 8 లక్షలు, అబ్కారీ శాఖ 1.4 కోట్ల మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు. 62 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను 26 లొకేషన్స్‌గా విభజించి 28 మంది మైక్రో ఆఫీసర్ల పర్యవేక్షణలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని ఓటర్లు సకాలంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. సాయంత్రం 4 గంటలు దాటిన తదుపరి పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగానికి ఓటర్లు వేచియున్నట్లయితే చివరి నుండి మొదటి వరకు క్రమ సంఖ్యను కేటాయిస్తూ స్లిప్పులు జారీచేసి ఓటు హక్కు వినియోగానికి అవకాశం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్‌ఓ శ్రీనివాస్, ఆర్డిఓ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

# ఓటుభారం కాదు.. ప్రతిఒక్కరి బాధ్యత

వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్

పోచమ్మ మైదాన్, మే 11 ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వరంగల్ నగర ప్రజలు తమ ఓటుహక్కును బాధ్యతగా భావించి సోమవారం జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వరంగల్ తహసీల్దార్ ఎండి.ఇక్బాల్ ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అవుతుందని, నగర ప్రజలు ఓటు వేయడం భారంగా భావించకుండా భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటుహక్కు ప్రాధాన్యతను గురించి ప్రజలు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

పోచమ్మ మైదాన్, మే 11 ప్రభాతవార్త



వరంగల్ నగరంలోని కాకతీయ మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ హస్పిటల్ (పిఎంఎస్ఎస్‌వై) లోఘంగా అంతర్జాతీయ నర్సుల దినోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి పురస్కరించుకుని నర్సుల దినోత్సవం జరుపుకుంటారని హస్పిటల్ డిప్యూటీ సూపరిటెండెంట్ డాక్టర్ అనిల్ బాలరాజు తెలిపారు. అనంతరం వైద్యాధికారులు నర్సులతో కేక్ కట్ చేయించి వారిని శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో హస్పిటల్ డిప్యూటీ సూపరిటెండెంట్ డాక్టర్ అనిల్ బాలరాజు, హస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ మురళీ, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, హస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ దీపక్ రెడ్డి, ఇంఛార్జి నర్సింగ్ సూపర్‌టెండెంట్ సుశీల, నర్సులు మార్గరేట్, రంజిత, సృజన, శౌరీ, సరిత, సంధ్య, ఝాన్సీలు, హస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బొమ్మల కట్టయ్యకు ఘన నివాళి

పోచమ్మ మైదాన్, మే 11 ప్రభాతవార్త



దళిత రత్న, ప్రజారత్న వరంగల్ అంబేద్కర్ గా పిలువబడే బొమ్మల కట్టయ్య 3వ వర్ధంతి తూర్పు వరంగల్‌లోని కరీమాబాద్‌లో వారి నివాసంలో శనివారం నిర్వహిం చారు. వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ పాల్గొని కట్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంచనగిరి రాజ్ కుమార్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ సాయం

పోచమ్మ మైదాన్, మే 11 ప్రభాతవార్త

నిరుపేదలకు అండగా రక్తదాతలుగా కష్టాలో ఉన్న వారికి సాయం చేయడమే లక్ష్యంగా యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారు పని చేస్తున్నారు. వరంగల్ నగరంలోని రంగంపేటకు చెందిన కడారి జనార్ధన్ శుక్రవారం మరణించారు. అతని అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేయాల్సిందిగా రంగంపేటకు చెందిన మునిగాల రాంప్రసాద్ తెలిపారు. దీంతో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీసు కానిస్టేబుల్ కన్నెరాజు (స్విమ్మర్ రాజు)తన వాట్సప్ గ్రూప్‌లో దాతలను కోరారు. దాతలు అందజేసిన నగదు రూ. 25వేలను రక్తదాతలు, యువనేతాజీ ఫౌండేషన్ సభ్యులు, వరంగల్ పోలీసు శాఖ వారు జనార్ధన్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీసు కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), బొట్టు కమాలకర్, కోలా రాజేష్, గజ్జెల సుమన్, అలువల పృధ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఎస్‌కె.ముస్తాఫా, తూనం రాము, జాహ్నవి, అనురూప, షేక్ వహిద్ అహ్మాద్, ప్రసాద్, సృజన, మహేష్, నగేష్, చిరంజీవి, వెంకటేశ్, ఆశోక్, నరేష్, విక్రమ్, రాకేష్, రమేష్, శ్రీనివాస్, సంపత్, కృష్ణ, ఆనంద్, సుమన్, విజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజనాల శ్రీహరి మళ్లీ సొంతగూటికి

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

పార్టీకి సేవకుడిగా పని చేస్తా

పోచమ్మ మైదాన్, మే 11 ప్రభాతవార్త



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వివాదాలకు, పార్టీ విన్నూత కార్యక్రమాలకు కేరాఫ్‌గా నిలిచిన గత బిఆర్ఎస్ జిల్లా నాయకులు అయిన రాజనాల శ్రీహరి అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, మొదట బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరినప్పటికీ వారం రోజుల హైడ్రామా అనంతరం మళ్లీ కేటిఆర్ఎస్ ఆదేశాలతో బిఆర్ఎస్‌లోనే కొనసాగుతానని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర భర్త మసూద్ ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. అనంతరం పలు కారణాల రీత్యా కొంతకాలంగా తూర్పు రాజకీయాల్లో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని రాజనాల శ్రీహరి కానరాలేదు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై కొండా మురళీధర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుల నల్గొండ రమేష్, గోపాల్, నవీన్ రాజు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్నికల ప్రచారపర్వం

అశ్వాపురం,మే11,ప్రభాతవార్త.

రాష్ట్రవ్యాప్తంగా రేపు పార్లమెంటు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో శనివారం సాయంత్రానికి ఎన్నికల ప్రచారపర్వం ముగిసింది.ప్రజార రథాల మైకులు మూగబోయాయి.శనివారం సాయంత్రం నుండి 144సెక్షన్ అమలు చేయనున్నట్లు పోలీసులు ప్రకటించారు.ఓటర్లను ప్రభావితం చేయకుండా వుండేందుకు ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాలను సీజ్ చేశారు.ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తులు జిల్లా విడిచి వెళ్ళాలని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతిపౌరుడు సహకరించాలని ఎన్నికల నిర్వహణ అధికారులు పోలీసులు కోరారు.

# 'శ్వేతార్కుడి'కి ఘనంగా తమలపాకులతో అభిషేకం

## వైభవంగా కొనసాగుతున్న వసంతోత్సవాలు

కాజీపేట, ప్రభాతవార్త : హనుమకొండ జిల్లా కేంద్రంలోని కాజీపేట పట్టణంలో గల స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో వసంతోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. వసంతోత్సవాల్లో రెండవ రోజైన శనివారం ఉదయం శ్వేతార్క మూలగణపతిని తమలపాకులతో అభిషేకం చేశారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ఐనవోలు వెంకటేశ్వర్ల శర్మ, ఆలయ వైదిక నిర్వాహకులు బ్రహ్మశ్రీ ఐనవోలు రాధాకృష్ణశర్మ, ఐనవోలు సాయికృష్ణశర్మల నేతృత్వంలో వసంతోత్సవ ప్రత్యేక పూజలు



కొనసాగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లోక కళ్యాణార్థం..శ్వేతార్క మూలగణపతి వసంత కళ్యాణోత్సవ వేడుకల్లో తమలపాకులతో అభిషేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జ్యోతిష్యంలో గణపతి అనే అంశంపై బ్రహ్మశ్రీ కాకునూరి సూర్యనారాయణ భక్తులకు ఉద్దేశించి మాట్లాడుతూ..జ్యోతిష్యం వేదానికి నేత్రం వంటిదన్నారు. గణపతి ఆరాధనతో జాతకరవరమైన దోషాలు తొలగిపోతాయన్నారు. గణపతి అనుగ్రహం పొందితే జ్యోతిష్యంలో ప్రావిణ్యం పొందవచ్చునని తెలిపారు. ఈ ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ మేనేజర్ లక్కు రవి, అసిస్టెంట్ మేనేజర్ సుధీర్, పుల్యాల అరుణ్‌రెడ్డి, పీఆర్ఓ మణి,శ్రీనివాస్, రాజిరెడ్డి, సుజాత, రజిత,సీనమ్మ, కవిత, అరుణ, ఉమారాణి, ఉమాదేవి, భాగ్యలక్ష్మి, అర్చకులు, దేవాలయ కార్యకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## ఆర్.కృష్ణయ్యపై దాడి గర్హనీయం

కాజీపేట, ప్రభాతవార్త : బీసీల ఆశాజ్యోతి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులైన ఆర్.కృష్ణయ్యపై దాడి గర్హనీయమని బీసీ సంక్షేమ సంఘం నేత మేకల కేదారి యాదవ్ అన్నారు. కాజీపేట సోమిడిలో ఆయన మాట్లాడుతూ..దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యపై రాళ్ళదాడి చేసి గాయపరచడంను ప్రజాస్వామ్య వాదులందరు ఖండించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చరిత్ర పర్యాటక నిర్వహణ విభాగాధిపతిగా డాక్టర్ రాజ్‌కుమార్

ఎడ్యుకేషన్ కేయూ, మే 11 ప్రభాతవార్త :



కేయూ చరిత్ర, టూరిజం మేనేజ్మెంట్ విభాగ నూతన ఇన్‌చార్జి విభాగ అధిపతిగా టూరిజం మేనేజ్మెంట్ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ సిహెచ్.రాజ్‌కుమార్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేయగా, వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ చేతుల మీదుగా అందుకున్నారు. డాక్టర్ రాజ్‌కుమార్ 2001వ సంవత్సరంలో పార్ట్‌టైం అధ్యాపకునిగా విశ్వవిద్యాలయంలో ప్రవేశించారు. 2012వ సంవత్సరంలో ఒప్పంద అధ్యాపకులుగా పదోన్నతి పొందారు. 15కు పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పత్రాలు సమర్పించారు. డాక్టర్ రాజ్‌కుమార్ ప్రతాపరుద్ర వసతి గృహానికి సంయుక్త సంచాలకులుగా, యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల ఎంటీఎం విభాగ ఇన్‌చార్జి హెడ్‌గా, క్యాంపస్ కళాశాల ఎంటీఎం ఇన్‌చార్జిగా పనిచేశారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయ కామన్ మెస్, అంబేద్కర్ హాస్టల్, క్రీడా హాస్టల్‌లకు సంయుక్త సంచాలకులుగా, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్టడీ సెంటర్ సంచాలకులుగా ఉన్నారు. డాక్టర్ రాజ్‌కుమార్ ప్రస్తుత విభాగ అధిపతి ఆచార్య టి.మనోహర్ నుంచి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆచార్య టి.మనోహర్ రాజీనామా చేయడంతో ఈ ఖాళీ ఏర్పడింది. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రాజ్‌కుమార్‌ను అభినందించారు.

## 15నుంచి ఆర్ట్స్ కళాశాల సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, మే 11 ప్రభాతవార్త :



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 15వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించబడుతాయని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించబడుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

## వర్గీకరణ పేరుతో మోసం చేస్తున్న మందకృష్ణ మాదిగ

-దళిత క్రైస్తవ దండోర జాతీయ కన్వీనర్ గాలి వినోద్ కుమార్

ప్రభాతవార్త-బాలసముద్రం:



గత 30 సంవత్సరాలుగా మాదిగ ఉప కులాలల వర్గీకరణ పేరుతో మందకృష్ణ మాదిగ మోసం చేస్తున్నారని దళిత క్రైస్తవ దండోర జాతీయ కన్వీనర్ ఉస్మానియా తెలంగాణ విశ్వవిద్యాలయం మాజీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా గాలి వినోద్ కుమార్ ఆరోపించారు.వంద రోజుల్లో వర్గీకరణ సమస్యను పరిష్కారిస్తానన్న బిజెపి గత 10 సంవత్సరాలుగా అధికారంలో ఉండి వర్గీకరణ చట్టం చేయకపోవడమే కాకుండా కనీసం ఆర్డినెన్స్ కూడా తెలియదని అన్నారు.ఎమ్మెల్యే ఎన్నికల షెడ్యూలు విడుదలైన తర్వాత బిజెపి మందకృష్ణ మాదిగలు కుమ్మక్కై మరోసారి జాతిని మోసం చేయడానికి పార్లమెంటు ఎన్నికల్లో దళితులు క్రైస్తవులను మైనార్టీలను,బీసీలను మోసం చేస్తున్నారని,బిజెపి పార్టీ 1999 నుండి 2004 వరకు బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉండి ఆనాటి టిడిపి రాష్ట్ర ప్రభుత్వము తమకు అధికారం లేకపోయిన వర్గీకరణ చట్టం చేసిందని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎందుకు వర్గీకరణ చట్టం ఆనాడే చేయలేదని దళిత క్రైస్తవ దండోర జాతీయ కన్వీనర్ ఉస్మానియా తెలంగాణ విశ్వవిద్యాలయాల మాజీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా గాలి వినోద్ కుమార్ ఆరోపించారు.శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత క్రైస్తవుడైన మంద ఏలియా మాదిగ ఏనాడు క్రైస్తవునిగా చెప్పుకునూ దమ్ము ధైర్యం లేదని బిజెపి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వకుండా వారికి రిజెర్వేషన్లు రద్దు చేసిందని దళితులు మైనార్టీలు క్రైస్తవులను బిజెపి అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో ముఖ్యంగా మణిపూర్ బిజెపి ప్రభుత్వం మారణ హోమాన్ని సృష్టించిందని అన్నారు.ఈ సమావేశంలో జాతీయ దళిత క్రిస్టియన్ కౌన్సిల్ జాతీయ నాయకులు బోడ డిన్న, కాంగ్రెస్ దళిత నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, వివిధ క్రైస్తవ సంఘాల పాస్టర్లు, బీసీ ఎస్సీ మైనార్టీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్ టు డిపోలో ఉత్తమ ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

ప్రభాతవార్త-బాలసముద్రం:



వరంగల్ టు డిపోలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సభ శనివారం జరిగింది.ఈ సభలో డిపోలో అత్యున్నత ఆదాయం తీసుకొచ్చిన కండక్టర్ డ్రైవర్లతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్యారేజ్ సిబ్బందికి గతనెలకు గాను ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి ఉద్యోగులకు డిపో మేనేజర్ జి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో వీరికి సన్మానంతో పాటు ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది.ఇట్టి సమావేశానికి అధ్యక్షత వహించిన డిపో మేనేజర్ జి.సురేష్ మాట్లాడుతూ మన సంస్థ నిర్దేశించినటువంటి లక్ష్యాలు సాధించే దిశగా ఈ ఆదర్శ ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని కష్టపడి పనిచేసి రాబోయే రోజుల్లో సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.ఈ సమావేశంలో సిఐ జ్యోత్స్న, ఎంఎఫ్ అమల, ఎస్‌టిఐపిపి కుమార్, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్లు, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు నియోజకవర్గం 39,40,41వ డివిజన్‌ల యువత బిజెపిలో చేరికలు

ప్రభాతవార్త-కరీమాబాద్:

భారతీయ జనతా పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గం 39, 40, 41వ డివిజన్‌ల యువత బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ చేతుల మీదుగా స్వచ్ఛందంగా బిజెపి పార్టీలో చేరారు.40వ డివిజన్ అధ్యక్షులు ఆకుతోట రాజు మరియు బిజెపి నాయకులు సుంకరి రాజు ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ నేను మోదీ కుటుంబ సభ్యుడినే అని ప్రతి ఒక్కరు భావిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయంలో మనవంతు కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.యువకులు పార్టీలో చేరగా,వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి వరంగల్ బిజెపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకు కృషి చేయాలని వారికి సూచించారు.



## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

-పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి

పరకాల, మే 11, ప్రభాతవార్త

రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వం ధాన్యం సేకరించడంలో పూర్తిగా విఫలం అయ్యిందని పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి విమర్శించారు.రైతులు మద్దతు ధర లేక మధ్యవర్తుల చెంతకు వెళ్లి వారి ధాన్యం అమ్ముకోలేక మార్కెట్ తీసుకెళ్తే కోనేవాళ్ల లేక నానతంటాలు పడుతున్నారని పేర్కొన్నారు.పది



సంవత్సరాల కాలం పాటు కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా సహకరించి ఉచిత విద్యుత్ అందే విధంగా మిషన్ కాకతీయ ద్వారా భూగర్భ జలాలు పెంపొందించే విధంగా రైతులకు ఆర్థికంగా ఆదుకోవాలని రైతుబంధు ద్వారా అన్ని సౌకర్యాలు సమకూర్చినందుకు రైతులు రికార్డు స్థాయిలో ధాన్యం పండించారని గుర్తు చేశారు.ధాన్యాన్ని రైతులు మార్కెట్‌లో అమ్ముకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోపక్క ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించే పరిస్థితిలో లేదని ఇటీవల గత రెండు మూడు రోజుల నుండి కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి ముద్దై కొనుగోలుదారులు ధాన్యం కొనడానికి ముందుకు రావడం లేదన్నారు.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ముందుకు వచ్చి వెంటనే కొనుగోలు చేసి,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు అదనంగా బోనస్ రూ.500 చెల్లించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కేవలం ఓట్ల కోసం వాడుకొని వాళ్లని ఇబ్బంది పాలు చేసినందుకు పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు వాళ్లకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

## మా మద్దతు కూడా కాంగ్రెస్‌పార్టీకే

### జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం

*గూడూరు, మే 11, ప్రభాతవార్త*

ఈ పార్లమెంటు ఎన్నికల్లో తమ మద్దతు కూడా కాంగ్రెస్‌పార్టీకే ఇస్తున్నట్లు గూడూరు జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావులు స్పష్టం చేసారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన బిఆర్‌ఎస్‌పార్టీ మాజీ సర్పంచ్‌లు, ఇతర నాయకులతో కలిసి శనివారం గూడూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు బిఆర్‌ఎస్ పార్టీలో కొనసాగిన వీరు ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఓటమి తర్వాత చోటు చేసుకున్న పరిణామాల క్రమంలో మౌనంగా ఉన్న వీరు శనివారం తమ గళం వినిపించారు. కేంద్రంలో పదేళ్లుగా తన పాలన కొనసాగిస్తున్న బిజెపి దేశ అభివృద్ధికి ఒరగబెట్టిందేమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రావడంతో పాటు రాహుల్‌గాంధీ ప్రధాని అయితేనే అన్ని



వర్గాల అభివృద్ధి సాధ్యమని తాము భావిస్తున్నామన్నారు. ప్రధానంగా బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారన్న వాదన బలంగా ఉన్న క్రమంలో బిజెపి గద్దెనెక్కకుండా చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి పాలన కూడా సంతృప్తికరంగా కొనసాగుతున్నదన్నారు. పార్లమెంటు సభ్యులుగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, అందుకే మానుకోట పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌కు తాము తమ వ్యక్తిగతంగా పూర్తి మద్దతు ఇస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌లు సంధ్య, రాజు, బాలులతో పాటు యాకుబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కు కల్గిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి



*కార్పొరేషన్, మే11, ప్రభాతవార్త:*

ఓటు హక్కు వున్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఖమ్మం పెవిలియన్‌గ్రౌండ్ వాకర్స్ ఆసోసియేషన్ సభ్యులు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్‌బాబు, ప్రధాన కార్యదర్శి కొండమీది వెంకట్, ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు ఓటరు అవగాహనలో భాగంగా ఓటరు చైతన్యం కొరకు ఈ నెల 13న పోలింగ్ విషయమై ప్రతి ఒక్కరు చైతన్యం కావాలని ఎన్నికల పోలింగ్ ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జరుగుతుందన్నారు. ఎన్నికల్లో గెలిచిన వారు పాలకులుగా శాసనాలు చేస్తారని, ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తాయని ఓటు వేయకుంటే మనం ప్రశ్నించే హక్కును కోల్పోతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ భాస్కర్, హరిబాబు, శ్రీకాంత్, శ్రీనివాస్, సదానందం, వెంకటరెడ్డి, ఉపేందర్, సైలార్, జనార్దన్, రమేష్, గోవర్దన్ మొదలైన వారు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌కు సిద్ధం

### మండలంలో 47708 మంది ఓటర్లు

### సమస్యాత్మక గ్రామంగా గుండెంగ

*గూడూరు, మే 11, ప్రభాతవార్త*

పార్లమెంటు ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈనెల 13న జరగనున్న పోలింగ్‌కు మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేసి ఉంచారు. మండలంలోని 39 గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం 51 పోలింగ్ స్టేషన్లు ఉండగా వాటిని ఆయా గ్రామాల్లోని పంచాయతి కార్యాలయ భవనాలు, పాఠశాల భవనాల్లో ఏర్పాటు చేసారు. పోలింగ్ స్టేషన్‌ల నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను ఎన్నికల అధికారులు ఇప్పటికే పూర్తి చేసి ఉంచారు. అధికారిక సమాచారం ప్రకారం మండలంలో ఈ పోలింగ్ స్టేషన్‌ల ద్వారా మొత్తం 47708 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో 23904 మంది పురుష ఓటర్లు ఉన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలప్పుడు మండలంలో 46591 మంది ఓటర్లు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య మరో రెండు వందల వరకు పెరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో 84 శాతం పోలింగ్ జరగగా ఈ సారి పోలింగ్ శాతం ఏ విధంగా ఉండనుందనేదానిపై చర్చ జరుగుతోంది. ప్రధాన పార్టీలన్నీ మండలంలో తమ ఎన్నికల ప్రచారాన్ని హోరాహోరీగా నిర్వహించగా శనివారం సాయంత్రంతో ఈ హడావిడి ముగిసింది. ఇక ఓటర్లను నేరుగా కలిసి ఓట్లను అభ్యర్థించే దిశగా ఆయా పార్టీల స్థానిక నాయకులు పావులు కదుపుతున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపట్టారు. ఏర్పాట్లకు అనుగుణంగా పలు సూచనలు జారీ చేసారు. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగుల కొరకు ర్యాంపులను ఏర్పాటు చేసి ట్రైసైకిళ్లను అందుబాటులో ఉంచారు. క్యూలైన్ల కొరకు బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యుత్, నీటి సౌకర్యాలను అందుబాటులో ఉండేలా చేసారు. మండలంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అధికారులు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని గుండెంగలోని పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఇక్కడ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే దిశగా దృష్టి సారిస్తున్నారు. సిఆర్‌పిఎఫ్ బలగాలతో పాటు సివిల్ పోలీసులు ఇక్కడ బందోబస్తు నిర్వహించనున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. ఇప్పటికే గ్రామంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. అదే విధంగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు ఇప్పటి వరకు 378 మంది ట్రబుల్ మాంగర్స్‌ను తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని మూడు పోలింగ్ కేంద్రాలను మాడల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి ఆ దిశగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని చంద్రుగూడెంలోని అశ్రమ పాఠశాలలో నిర్వహించే పోలింగ్ కేంద్రాన్ని మహిళా పోలింగ్ కేంద్రంగా, గ్రామపంచాయతి కార్యాలయంలో నిర్వహించే పోలింగ్ కేంద్రాన్ని మాడల్ కేంద్రంగా, మండలంలోని తెజావత్‌రాంసింగ్ తండాలోని పోలింగ్ కేంద్రాన్ని యూత్ మాడల్ కేంద్రంగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఏర్పాట్లను ఎంపిడిఓ వీరస్వామి, డిటి కోమల శనివారం సాయంత్రం పరిశీలించారు.

# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### పోలీస్ కమిషనర్‌తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించిన వరంగల్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

*వరంగల్ కలెక్టరేట్, మే 11, ప్రభాతవార్త :*

పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలసి విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ...వరంగల్ పార్లమెంట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహణపై తీసుకుంటున్న చర్యలు, ఓటర్స్ వివరాలు, పోలింగ్ స్టేషన్‌స లొకేషన్‌స, ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, ఈవీఎం కమిషనింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలు, పిఓ, ఓపిఓ, వివరాలు, ఫిర్యాదులు, ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్, హోమ్ వోటింగ్ నిర్వహణ, సర్వీస్ ఓటర్స్, వీడియో కెమెరా వెబ్ కాస్టింగ్, సిసి టీవీ, డిస్ట్రిబ్యూటింగ్ రెసెప్షన్, కౌంటింగ్ సెంటర్స్, పోలింగ్ నిర్వహణ ప్రదేశాలకు 144 సెక్షన్ అమలు తదితర అంశాల పూర్తి సమాచారాన్ని రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య వివరించారు. శనివారం సాయంత్రం 5 గంటలకు నుండి ఎన్నికల ప్రచారం ముగిసిందని తెలిపారు. ఇక ఎలాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించకఉండా క్విక్ రాస్పాన్స్ టీం నియమించాం

ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘున జరగకుండా వచ్చే 48 గంటలు ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలతో అను నిత్యం పర్యవేక్షించడంతో పాటు ప్రతి మండలానికి ఒక క్విక్ రెస్పాన్స్ టీంలను నియమించడం జరిగిందన్నారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ చేయుటలో భాగంగా ఇప్పటివరకు 98.29 శాతం ఓటర్స్‌కు అందించామన్నారు. ప్రచాస్వామ్యంలో ప్రతి ఓటరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించడం కొరకు కావలసిన 12 గుర్తింపు కార్డులు గురించి తెలియజేశారు. ఈ నెల 13 జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే




సిబ్బంది ఈ నెల 12న సాయంత్రానికే వారికి కేటాయించిన కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. 2126 మంది పీవోలు, 2126 మంది ఏపీవోలు, 4342 మంది ఓపీవోలకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకొని సిద్ధంగా ఉన్నారని పోలీసులు కూడా ఎన్నికల విధులకు రెడీగా ఉన్నారని పోలింగ్ నిర్వహణ సజావుగా జరిగేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏఆర్‌వోలు తమ వద్దకు చేరిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారని చెప్పారు. వరంగల్ పశ్చిమ, పరికాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించినవి ఏనుమాముల మారెనకట్ యార్డులో, స్టేషన్లన్పూర్, పాలకుర్తి భూపాలపల్లి, అసెంబ్లీ సెంటిమెంట్లకు సంబంధించినవి ఆయా సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ల నుండి, ప్రణాళిక బద్ధంగా 12న మధ్యాహ్నం నుండి ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేలా పక్క చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏడు సెగ్మెంట్లలో పోలింగ్ అనంతరం ఏడు సెగ్మెంట్లలోని ఈవీఎంలను ఏనుమాములలో గోడౌన్‌లలో భద్రపరచడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీన ఉదయం సాధారణ ఎన్నికల పరిశీలకుల సమక్షంలో స్క్రిటిని చేయడం జరుగుతుందని, ఈ నెల 14 నుండి గోడౌన్ నెంబర్ 18లో స్ట్రాంగ్ రూమును పోటీలో ఉన్న అభ్యర్థులు పరిశీలించుకో వచ్చని అన్నారు.

ఏనఉమాముల మార్కెట్ యార్డ్ గోడౌన్‌లో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు కేంద్రాలను పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించడానికి గల నిబంధనలు, కౌంటింగ్ ఏజెంట్ల నియామక నిబంధనలను. ఏఆర్ఓల బాధ్యతలు, మీడియా సెంటర్ ఏర్పాట్లు, సిసి కెమెరాల ఏర్పాటు, ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు, భద్రత చరనయలు విడియో గ్రఫీ, ఫైర్ సెఫ్టీ చరనయలు, తదితర విషయాల పై కలెక్టర్ వివరించారు. ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇస్తున్నట్లు, కౌంటింగ్ రూమ్, స్ట్రాంగ్ రూముల వద్ద ఎలా ఉండాలి, సీసీ కెమెరాలు ఏర్పాటు, వీడియోగ్రఫీ చేయడం, పటిష్ట భద్రత చర్యలు, తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ ఆయూబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, ప్రింట్ ఎలక్ట్రానిన్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.